ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 20.02.2026 | సంపుటి :12 సంచిక : 212 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## మానవ అభివృద్ధిలో ఏఐ కీలకం

### ఏఐని మనమే శాసించాలి: ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో మిగతా 2లో..

## ఏఐకి తెలంగాణే వేదిక

- ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు
- ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

2లో..

## ఏఐ ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధిలో నడిపిస్తాయి



### భారత్‌లో మార్పులు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి: సుందర్ పిచాయ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. ఢిల్లీలోని భారత మండపంలో జరు గుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో మిగతా 2లో..



## ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

### మార్చిలో జరుగనున్న పరీక్షలకు ఏర్పాట్లు ముమ్మరం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాల్ టికెట్ల ప్రక్రియ పూర్తయింది. మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డ్ మిగతా 2లో..

# శభాష్ రేవంత్ టీం..

### మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ప్రశంసించిన ఖర్గే, రాహుల్



- ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ
- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో ముఖ్యమంత్రి, మంత్రుల భేటీ
- మేడారం జాతర విజయవంతంగా నిర్వహణకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, మిగతా 2లో..



## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభం
- 28న పద్దును ప్రవేశపెట్టనున్న భట్టి

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. మిగతా 2లో..

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

### ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి



**రాయపూర్(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో మిగతా 9లో..



## ఈ బడ్జెట్‌లోనైనా గ్యారెంటీలకు నిధులు కేటాయించాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ

**హైదరాబాద్(జనంసాక్షి):**ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరపున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.

## 'సర్'కు సిద్ధంగా ఉండండి

### ఏపీ, తెలంగాణ సహా 22 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఎలక్షన్ కమిషన్ లేఖ

### అందుకు సన్నాహకాలను త్వరగా పూర్తి చేయాలని ఆయా రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లకు ఆదేశం




**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను దేశ వ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించిన సన్నాహకాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లకు ఎన్నికల సంఘం లేఖ రాసింది. దేశ వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టాలని గతేడాది జూన్‌లో నిర్ణ యించిన విషయాన్ని గుర్తుచేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే బిహార్‌లో 'సర్' పూర్తి కాగా.. ప్రస్తుతం తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. అస్సాంలో మాత్రం ఎస్ఐఆర్‌కు బదులు 'ప్రత్యేక సవరణ' పేరుతో ఓటరు జాబితా సవరణను పూర్తి చేశారు.

## టీజీఎస్పీడీసీఎల్‌లో భారీ అవినీతి

8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు




2లో..

## కేసీఆర్ ప్రజల్లోకి ఎందుకు రావడం లేదు?

తెలంగాణ సెంటిమెంట్‌తో రాజకీయం ఇంకెన్నాళ్లు?: కడియం

2లో..

## సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

- మూడు వారాలకు వాయిదా
- వ్యక్తిగత హాజరు నుంచి ముఖ్యమంత్రికి మినహాయింపు

## ఉచిత పథకాలతో దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతోంది

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే మిగతా 9లో..

## కొత్త పార్టీ పెడతా..

- సిద్ధిపేటలో పోటీచేస్తా : కవిత
- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి వస్తామని ధీమా



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్ని కల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆంఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం మిగతా 2లో..

## కవిత కొత్తపార్టీతో నష్టపోయేది బీఆర్ఎస్సే

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తగా పార్టీ స్థాపిస్తే.. భూస్థాపితమయ్యేది బీఆర్ఎస్‌యేనని, భాజపా కాదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి రామచందర్‌రావుతోపాటు ఎంపీ అరవింద్, పలువురు నాయకులు నివాళులర్పించారు. అనంతరం రామచందర్‌రావు మాట్లాడుతూ.. కవిత 'బీఆర్ఎస్ అనబోయి బీజేపీ' అన్నట్లున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భూస్థాపితం కాకుండా కవిత చూసుకోవాలని హితవు పలికారు.

## వెనెజువెలా చమురు కొనుగోలు చేసిన భారత్

### అమెరికాతో ట్రేడ్‌డీల్ వేళ కీలక పరిణామం




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశీయ ఇంధన అవసరాలకు ఆటం కం కలగకుండా భారత్ చమురు దిగుమతి వ్యూహాలను మార్చుకుం టోంది. తాజాగా వెనెజువెలా నుంచి చమురు కొనుగోళ్లను మొదలు పెట్టింది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యం లోని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తొలిసారి ఆ దేశం నుంచి కొనుగోళ్లు చేపట్టింది. అలాగే ప్రైవేటు సంస్థ హెచ్‌పీసీఎల్ మిట్టల్ ఎనర్జీ లిమిటెడ్ రెండేళ్లలో తొలిసారి అక్కడినుంచి ముడిచమురు కొన్నది. ఈ రెండు రిఫైనరీలు చెరో మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేశాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఈ వ్యవహారంపై రెండు సంస్థల నుంచి స్పందన రావాల్సిఉంది. ఇటీవల భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి అంగీకారం కుదిరిన సంగతి తెలిసిందే. అప్పుడు రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇంధన భద్రతకు ప్రాధాన్యమిస్తామని, దేశ అవసరాలకు అనుగుణంగా అవకాశం ఉన్నచోట కొనుగోలు చేస్తామనే మన దేశం వెల్లడించింది. అలాగే వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు పేర్కొంది. ఈనేపథ్యంలో తాజా కొనుగోళ్లు జరిగినట్లు తెలుస్తోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
20.02.2026

# శభాష్ రేవంత్ టీం..



అద్దూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

## తెలంగాణ ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండటంతో, బోర్డు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, వారి సంబంధిత కళాశాల ప్రిన్సిపాళ్ల నుండి ధ్రువీకరించిన హాల్ టికెట్లను తీసుకోవాలని బోర్డు సూచించింది. విద్యార్థుల సౌకర్యార్థం వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే లింక్‌ను కూడా పంపుతున్నారు. ఈసారి సాంకేతికతను జోడిస్తూ బోర్డు కీలక మార్పులు చేసింది. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా , ఖచ్చితంగా గుర్తించడానికి వీలుగా హాల్ టికెట్లపై 'క్యూఆర్ కోడ్' ను ముద్రించారు. దీనిని స్కాన్ చేయడం ద్వారా సెంటర్ లోకేషన్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఒకవేళ హాల్ టికెట్‌లో పేరు, ఫోటో, సంతకం లేదా సబ్జెక్టుల సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు హెచ్చరించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హాల్ టికెట్లు అందిన వెంటనే అన్ని వివరాలను సరిచూసుకోవడం, పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందే సందర్శించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు నుంచే ప్రారంభం కానున్న ఈ వార్షిక పరీక్షల

## రఫేల్‌తో భారత రక్షణ రంగం మరింత బలోపేతం: మెక్రాన్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత్- ఫ్రాన్స్‌ల మధ్య రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలు అంశాన్ని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్వాగతించారు. ఈ వ్యవహారంపై వస్తున్న విమర్శలను తోసిపుచ్చారు. ఈ యుద్ధ విమానాలు భారత్‌ను బలీయమైన సైనిక శక్తిగా మారుస్తాయని తెలిపారు. అలాగే రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందిస్తాయని ఓ జాతీయ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు."భారత ప్రభుత్వానికి, దసో ఏవియేషన్‌కు మధ్య జరుగుతున్న చర్చల్లో రఫేల్ కొనుగోళ్లు ఓ భాగం. దీనిపై ఎందుకు విమర్శలు వస్తున్నాయో అర్థం కావడం లేదు. ఎందుకంటే ఈ డీల్ భారత్‌ను సైనికపరంగా మరింత శక్తిమంతం చేస్తుంది. స్థానికంగా మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇటీవల భారత్- ఫ్రాన్స్ మధ్య సంబంధాలను 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచాలని నిర్ణయించాం. ఇందులో రఫేల్ ఒప్పందం కీలకపాత్ర పోషిస్తుంది" అని మెక్రాన్ వ్యాఖ్యానించారు.ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలుకు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని 'రక్షణ కొనుగోళ్ల మండలి' (డీఏసీ) ఇటీవల ఆమోదముద్ర వేసింది. ఈ ఫైటర్ జెట్ల తయారీలో 'మేక్ ఇన్ ఇండియా' పరికరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజ్‌నాథ్ సింగ్ ఫ్రాన్స్‌ను కోరారు. దీనిపై మెక్రాన్ మాట్లాడుతూ.. రక్షణ ఉత్పత్తుల్లో గరిష్ఠ సంఖ్యలో భారతీయ విడిభాగాలను వాడేందుకు, కీలక పరికరాలను భారత్‌లో తయారు చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

## నైజీరియా గనిలో విషవాయువుల లీక్

### 37మంది మృతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(జనంసాక్షి):**నైజీరియాలోని ఓ గనిలో విషవాయువులు లీకయ్యాయి. ఆ విష వాయువులను పీల్చి 37 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఓ గనిలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని అక్కడి పోలీస్ అధికారులు వెల్లడించారు. నార్త్ సెంట్రల్ నైజీరియాలోని ఎ-లాటు రాష్ట్రంలోని ఓ గనిలో ఆకస్మికంగా లెడ్ ఆక్సైడ్, సల్ఫర్, కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్‌లు లీక్ అయ్యాయి. ఈ వాయువులు మానవాళికి విషపూరితమైనవి. పైగా గనిలో వెంటిలేషన్ కూడా తక్కువగా ఉండడంతో వీటి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఈ విష వాయువులను పీల్చి 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 26 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని అధికారులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నైజీరియా సర్కారు ఈ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించింది. గనిలో విష వాయువులు లీకవుతాయనే విషయంలో అవగాహన లేకపోవడంతోనే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని అక్కడి మంత్రి చెప్పారు. ప్రమాదానికి కారణమైన గని సక్రమమైనదా, అక్రమమైనదా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

## టీజీఎస్పీడీసీఎల్‌లో భారీ అవినీతి

### 8మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్(జనంసాక్షి):**దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు , అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది. అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## సీఎం రేవంత్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

- మూడు వారాలకు వాయిదా
- వ్యక్తిగత హాజరు నుంచి ముఖ్యమంత్రికి మినహాయింపు

**హైదరాబాద్(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపునిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

## కొత్త పార్టీ పెడతా..

చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## కేసీఆర్ ప్రజల్లోకి ఎందుకు రావడం లేదు?

### తెలంగాణ సెంటిమెంట్‌తో రాజకీయం ఇంకెన్నాళ్లు?: కడియం శ్రీహరి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ జాతిపితగా చెప్పుకొంటున్న కేసీఆర్ ఎందుకు ప్రజల్లోకి రావడం లేదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంలో ప్రతి ఒక్కరూ అనేక అక్రమాలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కున్నారని అన్నారు. కూలిపోయే కాళేశ్వరం కట్టి.. తెలంగాణను దివాలా తీయించారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం రూ.వేల కోట్ల ఆస్తులు చెమటోడ్చి సంపాదించిందా? అని నిలదీశారు. " అధికారం పోయినా.. అహంకారం తగ్గలేదు. ఇంకెన్నాళ్లు తెలంగాణ సెంటిమెంట్‌తో రాజకీయాలు చేస్తారు. భాజపా, బీఆర్ఎస్.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయి" అని మండిపడ్డారు.



## ఏఐ ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధిలో నడిపిస్తాయి

పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

ఏ దేశానికీ సాధ్యం కానిది భారత్ చేసింది: మెక్రాన్

"డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకుసాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారు" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు.

ఏఐ వాస్తవం: చంద్రశేఖరన్

"ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోంది. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనది" అని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు.

భారత్‌ది కీలక పాత్ర: డారియో

"గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుంది" అని ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

## మానవ అభివృద్ధిలో ఏఐ కీలకం

దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## ప్రజల తీర్పును గౌరవించకుండా అరాచకాలకు పాల్పడుతున్నారు

- ప్రభుత్వ తీరుపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు
- క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..అప్పుడు చూపిస్తాం
- జైలులో బాల్క సుమన్‌కు హరీశ్ పరామర్శ



**ఆదిలాబాద్(జనంసాక్షి):**ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి ఇన్సిడెంట్‌పై గవర్నర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని హరీశ్ రావు కోరారు. 'వినాశకాలే విపరీత బుద్ధి.. పోలీసులూ తస్మాత్ జాగ్రత్త' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వార్నింగ్ ఇచ్చారు. కాగా, జైల్లో ఉన్న బాల్కసుమన్‌ను హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ మంత్రి రామన్న పరామర్శించారు.

## ఏఐకి తెలంగాణే వేదిక: శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా-ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేట్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేథ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర



ప్రభుత్వం తెలంగాణను ఏఐ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.కృత్రమ మేథ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దుతున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్శిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.



# రేవంత్ సర్కారులో ప్రజాస్వామ్యం ఖూనీ

- తప్పులన్నీ వారే చేస్తూ బీఆర్ఎస్‌పై వేస్తున్నారు
- ప్రజలే వారికి బుద్ధి చెప్తారు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు
- జైలులో బాల్క సుమన్‌తో ములాఖత్

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** లేనిపోని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. జిల్లాకేంద్రంలోని సెంట్రల్ జైలులో రిమాండులో శిక్ష అనుభవిస్తున్న మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను పరామర్శించేందుకు వచ్చారు. జైలు బయట పలు విషయాలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల్ని ఇబ్బందులపాలు చేస్తోందన్నారు. తప్పులన్నీ వారే చేస్తూ ఆ తప్పులను బీఆర్ఎస్‌పై వేస్తూ తమ నాయకులను, కార్యకర్తలను కటకటాల్లో వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో రేవంత్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచలేక కాలయాపన చేస్తున్నారని అన్నారు. బాల్క సుమన్ ఏ తప్పూ చేయకపోయినా అన్యాయంగా జైలులో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఆయన వెంట మాజి మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, నాయకులు లోలం శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నం సోదరులకు కవిత పరామర్శ

- రెడ్యాలలో రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు..



**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** విగ్ టీవీ (గ్రూప్) చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి గారి తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఈనెల 11న మృతి చెందగా, గురువారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రెడ్యాల గ్రామానికి వెళ్లి స్వర్గీయ వెన్నం రాఘవేందర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెన్నం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కీర్తిశేషులు రాఘవేందర్ రెడ్డి మృతి తీరని లోటని పేర్కొన్నారు. వ్యవసాయం పట్ల మక్కువతో స్వగ్రామంలోనే ఉండి చివరి వరకు రైతుగా సేవలందించిన ఆయన గ్రామాభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి, రాష్ట్ర అధికార ప్రతినిధి నమాస శ్రీకాంత్ గౌడ్, గందసిరి వేణు, ఇస్మాయిల్ గుగులోత్ సంతోష్, తెలంగాణ జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల చెంపచెల్లుమనిపించామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి కాంగ్రెస్‌తో కుమ్మక్కైందని విమర్శించారు. భాజపాను అడ్డుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి. మజ్లిస్ కోసమే భాగ్యనగరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మూడు ముక్కలు చేశారు. రూ.2.18 లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడికి పోయాయి. ఢిల్లీకి మూటలు పంపేందుకే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా బయటపెడతాం. అవినీతికి సంబంధించిన ఆడియో రికార్డులు మా వద్ద ఉన్నాయి. 2029లో ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండదని బండి సంజయ్ అన్నారు.

## దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**మేడ్చల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలోని దుండిగల్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. పరిపాలనా రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ దరఖాస్తుల వ్యవహారంపై విచారణ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం పనితీరుపై ఆడిట్, టెక్నికల్ విభాగంతో సహా సంబంధిత విభాగాలు సహాయం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మున్సిపల్ కార్యాలయంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లపై లంచాల ఆరోపణలు వెల్లువెత్తాయి. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వాట్సాప్ చాట్‌లో ఈ వ్యవహారం బయటపడింది. సూపర్‌వైజర్ భర్త కంపెనీకి అనధికారికంగా నిధులు మళ్లించినట్లు గుర్తించారు. సోదాలు జరిగే సమయంలో ఒక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఐదుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది గైర్హాజరైనట్లు తెలిపారు. ‘ఎం-ఎం’ ద్వారా పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తారుమారు చేసినట్లు గుర్తించారు. 49 భవనాల నిర్మాణాలకు కావాల్సిన అనుమతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 21 రోజుల పరిమితికి మించి 12 ఉన్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే, 32 అనధికార నిర్మాణ కేసుల్లో 28 కేసుల్లో రెండవ నోటీసులు జారీ చేయకపోవడం, ఈ?5 అనధికార భవనాలకు ఈ?3 అనుమతిని అక్రమంగా మంజూరు చేసినట్లు గుర్తించారు. అధికారులపై వచ్చిన ఆరోపణలతో వారి ఖాతాల బ్యాంక్ స్టేట్మెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలించనున్నారు. ఈ సోదాల్లో కార్యాలయ రికార్డులు, రిజిస్టర్లు, ఫైల్ నోట్స్, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై అవసరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**పనుల పురోగతిపై డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యే రేవూరి సమీక్ష**



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** హనుమకొండ పరకాల ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు మరింత వేగవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల ఇందిరా మహిళా డెయిరీ పనుల పురోగతిపై డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించిన పనుల పురోగతి, మహిళా సమాఖ్యకు ప్రభుత్వపరంగా అందించే సహాయ సహకారాలు, తదితర అంశాలపై డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి లు కలెక్టర్, ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టామో వాటి గురించిన సమగ్ర వివరాలు సిద్ధం చేయాలని డీఆర్డీవో మేన శ్రీను కు తెలియజేశారు. డెయిరీ కి సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. 25వేల లీటర్ల కెపాసిటి కలిగిన ప్రాసెసింగ్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసేవిధంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిలో అధికారులు వేగం పెంచాలన్నారు. అందులో భాగంగా నడికూడలో ఏర్పాటు చేస్తున్న బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ (బీఎంసీయూ) నిర్మాణ పనులు వేగవంతంగా మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. దామెర రోడ్డు నుండి డెయిరీ ప్లాంట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని పీఆర్ ఈఈ ఆత్మారామ్ కు తెలియజేశారు. రోడ్డు పనులను త్వరగా మొదలుపెట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎంసీయూల ఏర్పాటుకు కావాల్సిన మిషనరీ, క్యాన్లు, వెహికల్ హైరింగ్ కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీపీఎం సరిత, ఏపీఎం దివాకర్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణి ఫీడ్ బ్యాక్ వల్ల పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లు

- సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి హర్షం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** వారంలో ప్రతి మంగళ, శుక్రవారం రెండు రోజులపాటు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న సీఎం ప్రజావాణిలో భారీ ఎత్తున నగర, పట్టణ వాసుల నుంచి వస్తున్న ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ఫీడ్ బ్యాక్ తో పేదలకు ఐదు నుంచి పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం అని సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ముఖ్యంగా పాతబస్తీ సహ పట్టణ ప్రాంతాల్లో నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం పేద ప్రజల ప్రజలు సొంత నివాస స్థలం ఉండకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే పేద ప్రజలకు స్వయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం పట్ల చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయంతో రాష్ట్రంలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల రూపంలో నిలువనీడ నీడ కు మార్గం సుగమం సీఎం ప్రజావాణితో పాటు కలెక్టర్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి ప్రభుత్వమే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని చిన్నారెడ్డి అన్నారు. నగర, పట్టణ ప్రాంతాల్లో కాబోతోందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అంటే పేద ప్రజలకు కొండంత అండ అని ఆయన అన్నారు.

**గ్రామీణ ఇందిరమ్మ లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని, దీంతో బేస్మెంట్ స్థాయిలో పనులు పూర్తి చేసిన లబ్ధిదారులకు మేలు జరిగే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. ఇప్పటికే బేస్మెంట్ స్థాయిలో పనులు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల మినహాయించి మిగతా నాలుగు లక్షల రూపాయలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. దీంతో లక్షలాదిమంది లబ్ధిదారు లకు మేలు చేకూరుతుందని, ఇది శుభపరిణామని, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## బాలిక అదృశ్యంలో ఘోరం

- అత్యాచారానికి గురైన బాలిక
- గంజాయి సేవించి సామూహిక లైంగికదాడి

**హైదరాబాద్, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో అదృశ్యమైన మైనర్ బాలిక కేసు సంచలన మలుపు తిరిగింది. మూడు రోజుల క్రితం పుప్పాలగూడ పాషా కాలనీలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తమ కూతురు కనిపించడం లేదంటూ వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో బాలిక అదృశ్యం వెనుక దారుణ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. సోహెల్ అనే యువకుడు బాలికను నమ్మించి తనతో పాటు బయటకు తీసుకెళ్లాడు. అనంతరం ఘట్‌కేసర్ సమీపంలోని రాంపూర్ ప్రాంతానికి తీసుకెళ్లి, తన స్నేహితులు అర్బాజ్, ఇమ్రాన్‌తో కలిసి బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితులు గంజాయి సేవించిన అనంతరం బాలికపై ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## ‘పది’లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఈవోలు, హెడ్ మాస్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డాక్టర్ సత్య శారద , జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత హెడ్ మాస్టర్లను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి,లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశించారు.ఎఫ్ ఆర్ ఎస్ తప్పనిసరి అన్నారు. ఫేస్ రికగ్నైజ్ సిస్టమ్ రోజువారీగా నివేదికలు స్కూటినీ చేస్తారని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమయం అత్యంత కీలకమైనదని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని సబ్జెక్ట్ వారీగా ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణత పెంచుటకు ప్రతి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎస్.ఏ-1, ఎస్.ఏ--2 పరీక్షల్లో విద్యార్థుల ప్రజ్ఞను విశ్లేషించి, సబ్జెక్ట్ వారీగా వచ్చిన మార్కుల ఆధారంగా తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి కలిగేలా బోధన అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల సమయం అత్యంత కీలకమని, ప్రణాళిక అమలు, పర్యవేక్షణ చర్యలు కచ్చితంగా తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ యు స్రుజన్ తేజ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ అరుణ , జి సి డి ఓ ఫ్లోరెన్స్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కే శ్రీనివాస్ , విజయ్ కుమార్ , వేణుగోపాల్ , మండల విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పీఎం శ్రీ స్కూల్ సమీక్ష...**

జిల్లాలో 16 పీఎం శ్రీ స్కూల్స్ ఉండగా అందులోని పిల్లల సౌకర్యం స్పోర్ట్స్ తదితర అవసరాలకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ను ప్రణాళికబద్ధంగా ఖర్చు చేసి స్కూల్స్ ను ఆధునీకరించే విధంగా ఆకర్షణీయంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్లను ఆదేశించారు. పీఎం శ్రీ స్కూల్స్ ఆధునీకరణలో భాగంగా ఇంజనీరింగ్ వర్క్ పెండింగ్ ఉన్నట్లయితే ఉన్న నిధులను ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని టి డబ్ల్యూ ఈ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డీఓ విజయలక్ష్మి, డిపిస్‌వో భాగ్యలక్ష్మి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ అధికారి జఇజిగిరి తో పాటు పీఎం శ్రీ స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా పెన్‌గంగ పడవ ప్రయాణం

- కొటాల నుంచి మహారాష్ట్రకు రాకపోకలు
- ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?



**కొటాల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** పెన్‌గంగలో పడవ ప్రయాణం ఎంత భయంకరంగా ఉంటుందో అంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకోవాల్సిందే. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కొటాల మండలం లోని ప్రజలకు పక్కనున్న మహారాష్ట్రకు దగ్గర సంబంధాలు ఉండటంతో తాటిపల్లి గ్రామం మీదుగా పెన్‌గంగలో పడవ ప్రయాణం చేస్తేనే మహారాష్ట్రకు చేరుకుంటారు. గంగ దాటితే మహారాష్ట్రలోని ధరూర్ గ్రామం మీదుగా వివిధ పట్టణాలకు వెళ్తుంటారు. తాటిపల్లి గ్రామానికి ధరూర్ గ్రామానికి మధ్యలో పెన్‌గంగ ఉండటంతో తప్పడం లేదు. నిత్యం వందల మంది ప్రయాణం చేస్తుంటారు వేరే మార్గం లేకపోవడం ఒక కారణం అయితే గంగ పక్కనే మహారాష్ట్ర ఉండటంతో ఇదే దారిని ఎంచుకుంటున్నారు. ప్రయాణికులతో పాటు నిత్యావసరాల సరకులు రవాణా కొనసాగిస్తున్నారు. పడవలో సరుకులతోపాటు ద్విచక్ర వాహనాలు కూడా తీసుకెళ్తున్నారు. వేసవి కాలం గంగలో నీటి శాతం తక్కువగా ఉంటాయి అదే వర్షాకాలంలో అయితే నిండుకుండలా ప్రవహిస్తున్న సమయంలో పడవ ప్రయాణం చేసే వాళ్ల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. గంగా పరిసర ప్రాంతాలైన వీర్దండి, గుండాయిపేట్ తుమ్మిడిహెటి పార్డి, సాండ్ గాం గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులు కష్టాలు తీరాలంటే వీర్దండి సమీపంలో పెన్ గంగా (వర్ధా)పై బ్రిడ్జ్ నిర్మాణం చేపడితే ప్రయాణం సులభం అవుతుందని స్థానికులు అంటున్నారు.

**ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు ?**

పడవ నడిపే వాళ్లకు శిక్షణ ఎవరు ఇచ్చారు ప్రమాదకరమైన ప్రయాణంలో జరుగరాని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు అనే ఆరోపణలు వస్తున్నాయి. పరిమితికి మించి మందిని తీసుకెళ్లడం చేయకు పట్టే జారుడు పడవ నడపటం మంచిదేనా దీనిపై చర్యలు తీసుకోనే అధికారులు ఎవరు. ప్రయాణికులకు వేరే మార్గం లేక బిక్కు బిక్కు మంటూ ప్రయాణాలు చేస్తున్నారు.

**చర్యలు చేపడతాం**



నాటు పడవలో పరిమితిని మించి ప్రయాణికులను తీసుకెళ్లకుండా, శిక్షణ లేని వారు పడవ నడిపే వారిపై చర్యలు తీసుకుంటాము. పడవలో మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల వారు మధ్యలో ఎలాంటి బ్రిడ్జ్ లేకపోవడంతో నాటు పడవలో ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని కొటాల ఎస్ ఐ చంద్ర శేఖర్ తెలిపారు.

# భారత స్వాతంత్ర్య సంగ్రామం: అహింసా పోరాటం నుంచి సాయుధ ప్రతిఘటన వరకు!




భారత స్వాతంత్ర్య సాధన ప్రక్రియ ఒకే వ్యక్తి ప్రయత్నమో, ఒకే ఉద్యమ ఫలితమో కాదు. అది దశాబ్దాల పాటు కొనసాగిన రాజకీయ పోరాటాలు, సామాజిక మేల్కొలుపు, సాయుధ ప్రతిఘ టన, అహింసా ఉద్యమాలు, అంతర్జాతీయ పరిణామాల సమ్మేళనం. ఈ నేపథ్యంలో 'సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఉద్యమం వల్లనే బ్రిటిష్ ప్రభుత్వం స్వాతంత్ర్యం ఇచ్చింది' అన్న వాదన, 'గాంధీ ఉద్యమాలు నామమాత్రమేనా' అన్న ప్రశ్నలు చరిత్రలో తరచూ చర్చకు వస్తుంటాయి. ఈ అంశాలపై సమగ్రమైన పరిశోధనాత్మక దృష్టితో స్వాతంత్ర్య ఉద్యమం ప్రారంభం నుంచి 1947 వరకు జరిగిన ముఖ్య సంఘటనలను కాలక్రమంలో పరిశీలించడం అవస రం. 1857 సిపాయిల తిరుగుబాటు భారత స్వాతంత్ర్య పోరాటానికి తొలి పెద్ద మలుపు. అది విఫలమైనప్పటికీ బ్రిటిష్ పాలనపై వ్యతిరేక భావజాలాన్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేసింది. ఉత్తర భారతంలోని మీరట్, ఢిల్లీ, కాన్పూర్, లక్నో వంటి ప్రాంతాలలో విస్తరించిన ఈ తిరుగుబాటు బ్రిటిష్ పాలకులకు గట్టి హెచ్చరికగా మారింది. ఆ తరువాత 1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ స్థాపన జరిగింది. తొలి దశలో ఈ సంస్థ రాజ్యాంగబద్ధ సంస్కరణల ద్వారా హక్కులు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగింది. తొలి సమావేశంలో సుమారు 72 మంది సభ్యులు పాల్గొన్నారు. 1905లో బెంగాల్ విభజనతో ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. స్వదేశీ ఉద్యమం దేశీయ ఉత్పత్తుల వినియోగం పట్ల అవగాహన పెంచింది. ఈ ఉద్యమం కారణంగా 1905 నుంచి 1908 మధ్య బ్రిటిష్ వస్త్రాల దిగుమతు లు 15 శాతం తగ్గాయి. ఇది ఆర్థిక ప్రతిఘటనకు స్పష్టమైన సూచన. 1915లో మహాత్మా గాంధీ భారత రాజకీయాల్లోకి ప్రవేశించారు. దక్షిణాఫ్రికాలో సాధించిన సత్యాగ్రహ అనుభవాలతో ఆయన భారతదేశంలో కొత్త రాజకీయ సంస్కృతిని ప్రవేశపెట్టారు. 1917 చాంపారన్ సత్యాగ్రహం వేలాది నీలి రైతుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకొచ్చింది. 1918 ఖేడా ఉద్యమం పన్నుల భారానికి వ్యతిరేకంగా రైతులను సంఘటితం చేసింది. గాంధీ ప్రవేశపెట్టిన అహింస, సత్యాగ్రహ పద్ధతులు స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త దిశను ఇచ్చాయి. గ్రామీణ భారతాన్ని జాతీయ పోరాటంతో అనుసంధానం చేశాయి. 1919 జలియన్‌వాలాబాగ్ మారణహోమం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రగిలించింది. అధికారిక లెక్కల ప్రకారం 379 మంది మరణించగా, అనధికారిక అంచనాలు 1000 పైగా పేర్కొంటాయి. ఈ సంఘటన బ్రిటిష్ పాలన క్రూర స్వభావాన్ని ప్రపంచానికి చూపింది. దీని ప్రభావంగా 1920లో అసహకార ఉద్యమం ప్రారంభమైంది. సుమారు 2 కోట్ల మంది ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగాలు వదిలిపెట్టడం, బ్రిటిష్ విద్యా సంస్థలను బహిష్కరిం చడం, విదేశీ వస్త్రాలను దహనం చేయడం వంటి చర్యలు చేపట్టారు. గాంధీ చేపట్టిన ఉద్యమాలు కేవలం ప్రతీకాత్మక చర్యలు గా కాకుండా బ్రిటిష్ పాలన నైతిక ఆధారాలను బలహీనపరిచాయి. 1922 చౌరి చౌరా సంఘటన తరువాత గాంధీ ఉద్యమాన్ని ఉపసంహరించారు. ఈ నిర్ణయం అప్పట్లో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నా, అహింసా మార్గంపై ఆయన విశ్వాసాన్ని స్పష్టం చేసింది. 1927 సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం దేశవ్యాప్తంగా నిరసనలకు దారి తీసింది. 1928 నెహ్రూ నివేదిక పూర్తి స్వాతంత్ర్య లక్ష్యాన్ని స్పష్టంగా ప్రకటించింది. 1929 లాహోర్ కాంగ్రెస్ సమావేశంలో పూర్ణ స్వరాజ్య తీర్మానం ఆమోదం పొందింది. 1930 ఉప్పు సత్యాగ్రహం దీనికి స్పష్టమైన ఉదాహరణ. దండీ యాత్ర 78 మందితో ప్రారంభమై వేల మందితో ముగిసింది. ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడం సాధారణ ప్రజలకు స్వాతంత్ర్య పోరాటంలో ప్రత్యక్ష పాత్రను ఇచ్చింది. మహిళలు, రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో 60 వేల మందికి పైగా అరెస్టయ్యారు. మహిళల భాగస్వామ్యం సుమారు 15 శాతం. ఈ దశలో బ్రిటిష్ ప్రభుత్వం అనేకసార్లు చర్చలకు దిగాల్సి వచ్చింది. 1931 గాంధీ–ఇర్విన్ ఒప్పందం బ్రిటిష్ ప్రభుత్వాన్ని చర్చల టేబుల్ వద్దకు తీసుకొచ్చింది. గాంధీ చేపట్టిన నిరాహార దీక్షలు దేశీయ సమస్యలపై అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించాయి. ఇవి భావోద్వేగ చర్యలుగా మాత్రమే కాకుండా రాజకీయ ఒత్తిడి సాధనాలుగా పనిచేశాయి. 1935 భారత ప్రభుత్వ చట్టం పరిమిత స్వయం పాలనకు అవకాశం ఇచ్చింది. రైల్వే లైన్లు ధ్వంసం కావడం, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు జరగడం బ్రిటిష్ పరిపాలనను అస్థిరంగా మార్చాయి. లక్షలాది అరెస్టులు జరిగాయి. 1943 బెంగాల్ కరువు బ్రిటిష్ పాలన వైఫల్యాన్ని బయటపెట్టింది. సుమారు 30 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. 1945లో బ్రిటన్ ఎన్నికలలో లేబర్ పార్టీ విజయం సాధించింది. భారతదేశాన్ని నియంత్రించడానికి కావలసిన సైనిక ఖర్చులు భరించలేని స్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య ప్రక్రియను వేగవంతం చేయాలన్న నిర్ణయం తీసుకున్నారు. 1946 క్యాబినెట్ మిషన్ భారతదేశానికి అధికార బదలాయింపు రూపరేఖలను ప్రతిపాదిం చింది. కేంద్రం, ప్రావిన్సుల అధికారాలపై చర్చలు జరిగాయి. రాజకీయ భేదాభిప్రాయాలు కొనసాగినప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం వెనక్కి తగ్గక తప్పని పరిస్థితి ఏర్పడింది. 1947 మౌంట్‌బాటన్ ప్రణాళిక ప్రకారం అధికార బదలాయింపు నిర్ణయించబడింది. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందింది. భారత స్వాతంత్ర్యం గాంధీ అహింసా ఉద్యమాల వల్ల మాత్రమే సాధ్యమైంది అని చెప్పడం పూర్తిసత్యం కాదు. అలాగే సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం వల్లనే బ్రిటిష్ పాలన ముగిసిందని చెప్పడమూ అసంపూర్ణమే. గాంధీ ఉద్యమాలు ప్రజలను ఏకం చేసి నైతిక, రాజకీయ ఒత్తిడిని సృష్టించాయి. ఖాదీ వినియోగం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆలోచన ప్రచారం పొందింది. 1921 నాటికి ఖాదీ ఉత్పత్తి కేంద్రాలు 5 వేలకు పైగా ఏర్పడ్డాయి. ఇవి లక్షల మందికి ఉపాధిని అందించాయి. సుభాష్ చంద్రబోస్ చర్యలు సైనిక స్థాయిలో బ్రిటిష్ ఆధిపత్యాన్ని సవాల్ చేశాయి. రెండో ప్రపంచ యుద్ధం కలిగించిన ఆర్థిక దెబ్బతీతలు ఈ రెండింటికి తోడయ్యాయి. ఈ సమ్మేళనమే 1947లో భారత స్వాతంత్ర్యానికి దారి తీసింది. భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని అర్థం చేసుకోవాలంటే 19వ శతాబ్దం చివరి సామాజిక పరిస్థితులను గమనించాలి. బ్రిటిష్ పాలన కాలంలో భారతదేశం ముడి సరుకుల సరఫరాదారుగా, బ్రిటిష్ పరిశ్రమలకు మార్కెట్‌గా మార్చబడింది. 1765 నుంచి 1938 మధ్యకాలంలో భారతదేశం నుంచి బ్రిటన్‌కు తరలిన సంపద విలువ సుమారు 45 ట్రిలియన్ డాలర్లు అని ఆర్థిక చరిత్రకారుల అంచనా. ఈ దోపిడీ వల్ల రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. 1870 నుంచి 1900 మధ్యకాలంలో మాత్రమే 25 లక్షల మందికి పైగా ప్రజలు కరువుల కారణంగా మరణించా రు. 1757 ప్లాసీ యుద్ధం తరువాత బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అధికార పట్టు బలపడింది. 1858 తరువాత భారతదేశం నేరుగా బ్రిటిష్ క్రౌన్ పాలనలోకి వెళ్లింది. ఈ పాలన రాజకీయ ఆధిపత్యంతో పాటు ఆర్థిక దోపిడీ, సామాజిక నియంత్రణను తీవ్రంగా అమలు చేసింది. 1850 నాటికి భారతదేశం ప్రపంచ తయారీ రంగంలో 23 శాతం వాటా కలిగి ఉండగా, 1947 నాటికి అది 2 శాతానికి పడిపోయింది. ఈ ఆర్థిక పతనం స్వాతంత్ర్య ఉద్యమానికి మూలకారణంగా మారింది. ఈ పరిస్థితులు రాజకీయ చైతన్యానికి బలమైన పునాది వేశాయి. 1900 తరువాత విద్యా వ్యాప్తి పెరగడం రాజకీయ ఆలోచనలను వేగవంతం చేసింది. కలకత్తా, బొంబాయి, మద్రాస్ నగరాలు రాజకీయ చర్చలకు కేంద్రాలుగా మారాయి. పత్రికలు ప్రజల్లో జాతీయ భావజాలాన్ని వ్యాప్తి చేశాయి. 1910 నాటికి దేశంలో 600కు పైగా పత్రికలు ప్రచురణలో ఉన్నాయి. ఇవి బ్రిటిష్ పాలన లోపాలను ప్రజల ముందుకు తీసుకొచ్చాయి. గాంధీ నాయకత్వంలో స్వాతంత్ర్య ఉద్యమం గ్రామస్థాయికి విస్తరించింది. ఈ ఆర్థిక స్వావలంబన భావన రాజకీయ స్వాతంత్ర్య ఆలోచనకు బలాన్ని ఇచ్చింది. 1930లలో విద్యార్థి ఉద్యమాలు, కార్మిక సమ్మెలు స్వాతం త్ర్య ఉద్యమానికి కొత్త శక్తిని జోడించాయి. 1936 నాటికి దేశంలో నమోదైన కార్మిక సంఘాల సంఖ్య 241కు చేరింది. ఈ సంఘాలు వేతనాలు, పని గంటల అంశాలతో పాటు స్వాతంత్ర్య డిమాండ్‌ను కూడా ముందుకు తెచ్చాయి. ఇదే కాలంలో మహిళల రాజకీయ పాల్గొనడం గణనీయంగా పెరిగింది. సుభాష్ చంద్రబోస్ నాయక త్వంలో సాయుధ మార్గం దేశంలో మరో రాజకీయ ఆలోచనకు ప్రతీకగా నిలిచింది. అంతర్జాతీయంగా స్వయంప్రతిపత్తి సిద్ధాంతం బలపడటం కూడా కీలకంగా మారింది. ఈ అన్ని పరిణామాలు కలసి భారతదేశానికి అధికార బదలాయింపును అనివార్యంగా చేశాయి. భారత స్వాతంత్ర్యం కేవలం రాజకీయ అధికార మార్పిడి కాదు. ఇది భారతీయ సమాజంలో దశాబ్దాలుగా సాగిన మానసిక బంధనాల నుంచి విముక్తి ప్రక్రియ. ఈ స్వేచ్ఛ వెనుక లక్షలాది గుర్తు తెలియని త్యాగాలు దాగి ఉన్నాయి. రైతులు పన్నుల భారాన్ని భరించారు. కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. విద్యార్థులు చదువులు వదిలారు. ఈ సమిష్టి త్యాగాలే 1947 స్వాతంత్ర్యానికి పునాది. అందువల్ల గాంధీ ఉద్యమాలను నామమాత్రంగా కొట్టిపారేయడం చారిత్రక సత్యానికి విరుద్ధం. అదే విధంగా సుభాష్ చంద్రబోస్ పాత్రను అతిశయోక్తిగా మాత్రమే చూడడం కూడా సముచితం కాదు. భారత స్వాతంత్ర్య పోరాటం అనేది విభిన్న మార్గాలు, వ్యూహాలు, నాయకత్వాల సమగ్ర ఫలితం. కాబట్టి స్వాతంత్ర్యాన్ని ఒక వ్యక్తి లేదా ఒక ఉద్యమానికి మాత్రమే ఆపాదించడం చారిత్రక న్యాయానికి విరుద్ధం. అహింసా మార్గం ప్రజలను ఏకం చేసింది. సాయుధ మార్గం పాలకుల భయాన్ని పెంచింది. అంతర్జాతీయ పరిస్థితులు నిర్ణాయకంగా మారాయి. ఈ మూడింటి సమ్మేళనమే భారతదేశాన్ని స్వతంత్ర దేశంగా మార్చింది. ఈ మొత్తం ప్రక్రియను పరిశీలిస్తే గాంధీ చేపట్టిన అహింసా ఉద్యమాలు ప్రజలను రాజకీయంగా చైతన్యవంతులను చేశాయి. గ్రామీణ ప్రజలు, పట్టణ కార్మికులు, మహిళలు ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఈ సమిష్టి పోరాటమే 1947లో భారతదేశానికి స్వేచ్ఛను అందించింది.

భారత స్వాతంత్ర్య ఉద్యమం -- ముఖ్య సంఘటనలు, సంవత్సరాలు, గణాంకాలు: 1857 సిపాయిల తిరుగుబాటు – ఉత్తర భారతంలో 100కి పైగా కేంద్రాలు; 1885 కాంగ్రెస్ స్థాపన – తొలి సభ్యులు సుమారు 72; 1905 బెంగాల్ విభజన – బ్రిటిష్ వస్త్ర దిగుమతులు 15% తగ్గింపు; 1917 చాంపారన్ ఉద్యమం – వేలాది రైతుల భాగస్వామ్యం; 1919 జలియన్‌వాలాబాగ్ – అధికారిక మరణాలు 379; 1920 అసహకార ఉద్యమం – పాల్గొన్న ప్రజలు సుమారు 2 కోట్లు; 1930 ఉప్పు సత్యాగ్రహం – అరెస్టులు 60000కు పైగా; 1937 ప్రావిన్సు ఎన్నికలు – కాంగ్రెస్ అధికారంలో 7 ప్రావిన్సులు; 1942 క్విట్ ఇండియా ఉద్యమం – లక్షలాది అరెస్టులు; 1943 బెంగాల్ కరువు – మరణాలు సుమారు 30 లక్షలు; 1945 ఐఎన్ఏ విచారణలు – దేశవ్యాప్తంగా నిరసనలు; 1946 నౌకాదళ తిరుగుబాటు – పాల్గొన్న నావికులు 20000; 1947 స్వాతంత్ర్యం – ఆగస్టు 15 అధికార బదలాయింపు.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం




# పట్టా ఉంది.. మరి దిశ ఏది?

రాష్ట్రంలో ఒక చిన్న పట్టణంలో రమేష్ కుమార్ కొడుకు ఇంజినీరింగ్ పట్టా చేతికొచ్చిన రోజు ఇంట్లో దీపావళి వచ్చినట్లుంది. నాలుగేళ్ల కఠిన శ్రమ, లక్షలాది అప్పులు, నిద్రలేని రాత్రులు.. అన్నీ ఫలించాయని కుటుంబం సంబరపడింది. కానీ రెండేళ్లు గడిచినా ఆ అబ్బాయి ఉద్యోగ వేటలోనే ఉన్నాడు. పట్టా ఉంది.. కానీ పని దొరకడం లేదు. చదువు ఉంది.. కానీ నైపుణ్యం లేదు. డిగ్రీ ఉంది.. కానీ భవిష్యత్తుకు దిశ లేదు. ఇది రమేష్ కొడుకు ఒక్కడి సమస్య కాదు. తెలుగు రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగా లక్షలాది యువతీ యువకుల వాస్తవం ఇదే. వీధికో కాలేజీ, వేలల్లో పట్టాలు.. కానీ తదుపరి ఏమిటనే ఆందోళన యువతలో ఎక్కువ. విద్యా వ్యవస్థ గమ్యం తెలియని చట్రంలా మారింది. చదువు పెరిగింది.. జ్ఞానం ఎక్కడ? డిగ్రీలు పెరిగాయి.. ఆత్మవిశ్వాసం ఎక్కడ?

గత రెండు దశాబ్దాల్లో తెలుగు రాష్ట్రాల విద్యా ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఊరికో ఇంజినీరింగ్ కాలేజీ, వీధికో డిగ్రీ కళాశాల.. ఒకప్పుడు దేశంలోనే అత్యధిక ఇంజినీరింగ్ సీట్లు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డు సృష్టించింది. కానీ ఇప్పుడు అడ్మిషన్లు నిండని దయనీయ స్థితి. నాణ్యతా లోపం, అర్హత లేని అధ్యాపకులు, పేరుకే ల్యాబ్‌లు, ఆచరణాత్మక శిక్షణ లేకపోవడం.. విద్య వ్యాపారంగా మారింది. NASSCOM నివేదిక ప్రకారం ఏటా బయటకు వచ్చే ఇంజినీర్లలో కేవలం 30% మాత్రమే నేరుగా ఉద్యోగానికి సిద్ధంగా ఉంటున్నారు. మిగిలిన 70% మళ్లీ శిక్షణ తీసుకోవాల్సిందే. పరిశ్రమలు సర్టిఫికెట్లు చూస్తున్నాయి.. కానీ నైపుణ్యం కనిపించడం లేదని చెబుతున్నాయి. ఒక చిన్న సమస్య ఇచ్చి పరిష్కరించమంటే తడబడతారు.. పుస్తకాల డెఫినిషన్లు గడగడా చెబుతారు కానీ ప్రాక్టికల్‌గా వాడలేరని HRలు వాపోతున్నారు. సమాజం కూడా ఇంజినీర్, డాక్టర్, ఎంబీఏల చుట్టూ తిరుగుతోంది. మిగిలిన కోర్సులు తక్కువ స్థాయిగా భావిస్తోంది. తల్లిదండ్రుల కలల భారంతో, పొరుగువారి పోలికలతో యువత అయిష్టంగా చదువుతోంది. ఆసక్తి లేని పాఠాలు, ప్రాజెక్టులతో మనసు చంపుకుంటున్నారు. చేతికి పట్టా వచ్చినా ఆత్మవిశ్వాసం ఆమడదూరంలో ఉండిపోతోంది.

హిడెన్ అన్‌ఎంప్లాయ్‌మెంట్ భయంకరం. ఎం.ఎస్సీ చదివినవాడు హోటల్ సర్వర్ అవుతున్నాడు.. బి.టెక్ పట్టా ఆటో స్టీరింగ్ పట్టుతున్నాడు. ఇది వారి అసమర్థత కాదు.. వ్యవస్థ వైఫల్యం. కోచింగ్ సెంటర్లు పరీక్ష గెలిచే టెక్నిక్ నేర్పుతున్నాయి.. కానీ నైపుణ్యం కాదు. ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలు గణాంకాల్లో మెరుస్తున్నాయి.. కానీ నేల మీద మార్పు నత్తనడక. సిలబస్ అవుట్‌డేటెడ్, శిక్షణ అర్హులకు చేరడం లేదు, ఉపాధి కరువు. మన విద్య వ్యవస్థ వ్యవసాయం, చేతివృత్తులు, హస్తకళలను విస్మరించింది. వారసత్వ కళాకారులు నగరాల్లో కూలీలుగా మారుతున్నారు. యువతకు అసలు ప్రశ్న – నా ఇష్టం ఏమిటి? నేను ఏం కావాలి? –కు సమాధానం లేదు.

సాఫ్ట్‌వేర్ సీటు గెలుపు కాదు. వ్యాపారవేత్తగా ఎదగడం, కళల్లో రాణించడం, ఆధునిక వ్యవసాయం, సామాజిక సేవ.. ఎన్నో మార్గాలున్నాయి. కానీ పాఠశాలల్లో ప్రత్యామ్నాయాల గురించి పరిచయం లేదు. కెరీర్ కౌన్సెలింగ్ పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షే.

మార్పు అవసరం:
- సిలబస్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అప్‌డేట్
- అధ్యాపకులకు నిరంతర శిక్షణ
- ఇంటర్న్‌షిప్, ప్రాక్టికల్ శిక్షణ తప్పనిసరి
- పదో తరగతి నుంచే కెరీర్ కౌన్సెలింగ్

సమాజం హోదా కాకుండా కష్టాన్ని, సృజనాత్మకతను గౌరవించాలి. శ్రమ ఏదైనా గౌరవప్రదమే. నైపుణ్యమే అసలైన ఆస్తి. రమేష్ కొడుకు కథ మలుపు తిరిగింది. సాఫ్ట్‌వేర్ లోకంలో చోటు దక్కక పోయినా.. మట్టితో అనుబంధం గుర్తొచ్చి సేంద్రియ వ్యవసాయంలో రైతులకు దిశ చూపుతున్నాడు. ఇదే నిజమైన విజయం. పట్టా కాగితం ముక్క కాకూడదు.. నైపుణ్యానికి, ఆత్మవిశ్వాసానికి నిలువుటద్దం కావాలి. గమ్యం తెలిసిన దిశ ఉండాలి.

డా. సూర్యదేవర రామకృష్ణ
94907541696

# డేటా సెంటర్లు.. అభివృద్ధి, ఆందోళనలు



డిజిటల్ యుగంలో డేటా సెంటర్ల స్థాపన కొత్త శక్తి అని అంటున్నారు. ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, ఈ–కామర్స్, సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థలు ఇవన్నీ భారీగా డేటాపైనే ఆధారపడి ఉన్నా యి. ఈ నేపథ్యంలో భారత్‌లో డేటా సెంటర్లు స్థాపించాలనే చర్చ వేగం గా ముందుకు సాగుతోంది. హైదరాబాద్, చెన్నై, ముంబై, నోయిడా వంటి నగరాల్లో ఇప్పటికే అంతర్జాతీయ కంపెనీలు పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతు న్నాయి. అయితే ఈ డేటా సెంటర్ల వల్ల లాభాలేనా? లేక పర్యావ రణ, సామాజిక ఇబ్బందులూ ఉన్నాయా? ఇతర దేశాల అనుభవాలు ఏమి చెబుతున్నాయి? ఈ ప్రశ్నలు సమగ్రమైన అంచనాలను, అవగాహనను కోరుతున్నాయి.

డేటా సెంటర్ అంటే ఏమిటి? ఇది వేల సంఖ్యలో సర్వర్లు, స్టోరేజ్ వ్యవస్థలు, నెట్‌వర్క్ పరికరాలు ఉండే భారీ భవనం. ఉదాహరణకు గూగుల్, అమేజాన్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు నిర్వహిస్తున్నా యి. ఈ కేంద్రాలు 24 గంటలు పనిచేస్తాయి. కాబట్టి విద్యుత్, నీరు, భద్రత వంటి అంశాలు అత్యంత కీలకం. మొదట ప్రయోజనాల గురించి చూస్తే, డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఇది బలమైన మౌలిక వసతి. భారత్‌లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వంటి సేవలు రోజుకు కోట్ల ట్రాన్సాక్షన్లు నిర్వహిస్తున్నాయి. స్థానిక డేటా నిల్వ ఉంటే వేగం పెరుగుతుంది, డేటా సార్వభౌమాధికారం బలపడుతుంది. విదేశీ సర్వర్లపై ఆధారపడటం తగ్గు తుంది. రెండవది, పెట్టుబడులు. ఒక పెద్ద డేటా సెంటర్ నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు అవసరం. ఇది నిర్మాణ రంగం, విద్యుత్ రంగం, ఫైబర్ నెట్‌వర్క్ రంగాలకు ఉపాధి కల్పిస్తుంది. మూడవది, నైపుణ్యాల అభివృద్ధి. క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ భద్రత, ఏఐ వంటి రంగాల్లో యువతకు అవకా శాలు విస్తరిస్తాయి. నాలుగవది, ఎగుమతి అవకాశాలు. భారత్ తక్కువ ఖర్చుతో సేవలు అందిస్తే ఆసియా ప్రాంతానికి డిజిటల్ హబ్‌గా ఎదగగలదు. అయితే ప్రతీ అభివృద్ధికి వెనుకాల ఒక ఖరీదైన విపత్తు ఉంటుంది. డేటా సెంటర్లకు అపారమైన విద్యుత్ అవసరం. కొన్ని అంతర్జాతీయ నివేదికల ప్రకారం ప్రపంచ విద్యుత్ వినియోగంలో 2 నుండి 3 శాతం వరకు డేటా సెంటర్లే వినియోగిస్తున్నాయి. భారత్‌లో విద్యుత్ ఇంకా బొగ్గుపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. కాబట్టి డేటా సెంటర్లు పెరిగితే కార్బన్ ఉద్గారాలు పెరిగే ప్రమాదం ఉంది. రెండవది నీటి వినియోగం. సర్వర్లను చల్లబరచడానికి పెద్దమొత్తంలో నీరు అవసరం. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ఇది స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుంది.

ఇతర దేశాల అనుభవాలు ఈ అంశాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఉదాహరణకు ఐర్లాండ్‌లో డబ్లిన్ పరిసరాల్లో డేటా సెంటర్లు వేగంగా పెరిగా యి. అక్కడి విద్యుత్ వినియోగంలో గణనీయమైన భాగం డేటా సెంటర్లదే అయింది. దీనిపై స్థానిక ప్రజలు, పర్యావరణవాదులు ఆందోళనలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొత్త అనుమతులపై పరిమితులు విధించాల్సి వచ్చింది. అలాగే నెదర్లాండ్స్‌లో కూడా భారీ డేటా సెంటర్ల వల్ల విద్యుత్ ఒత్తిడి పెరగడంతో కొంతకాలం నిర్మాణాలకు తాత్కాలిక నిషేధం విధించారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా ఈ సమస్యను ఎదుర్కొన్నా యి. ముఖ్యంగా వర్జీనియా రాష్ట్రం ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ హబ్‌లలో ఒకటి. అక్కడి విద్యుత్ అవసరాలు అమితంగా పెరగడంతో కొత్త విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు అవసరమయ్యాయి. స్థానిక సమాజాలు శబ్ద కాలుష్యం, భూమి వినియోగం, నీటి వినియోగంపై అభ్యంతరాలు వ్యక్తం చేశాయి.


ఇక ఐస్‌లాండ్, నార్వే వంటి దేశాలు చల్లని వాతావరణం, పునరుత్పాదక శక్తి వనరులు ఉండటంతో డేటా సెంటర్లను ఆకర్షించగలిగాయి. చల్లని వాతావర ణం వల్ల శీతలీకరణ ఖర్చు తగ్గుతుంది. పునరుత్పాదక శక్తి వినియోగంతో కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. భారత్‌లో కూడా సౌర, గాలి విద్యుత్‌ను డేటా సెంటర్లకు కేటాయించడం అవసరం.

సామాజిక కోణం కూడా పరిశీలించాలి. భారీ భూభాగం అవసరమవుతుంది. రైతుల భూములు స్వాధీనం చేసుకోవాల్సి రావచ్చు. ఉపాధి అవకాశాలు ఉన్నా, అవి అధిక నైపుణ్యం కలిగినవారికే ఎక్కువగా లభిస్తాయి. స్థానిక కార్మికులకు పరిమిత ప్రయోజనం మాత్రమే ఉండే అవకాశం ఉంది. అదనంగా, డేటా భద్రత, గోప్యత అంశాలు కూడా కీలకం. డేటా సెంటర్లు దేశంలో ఉన్నాయనే కారణంగా మాత్రమే పౌరుల డేటా సురక్షితమవు తుందనే హామీ లేదు. బలమైన చట్టాలు, పారదర్శక నియంత్రణ అవసరం. అందువల్ల భారత్‌కు డేటా సెంటర్లు అవసరమే. కానీ అవి యాదృచ్ఛికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా రావాలి. పునరుత్పాదక శక్తి వినియోగం తప్పని సరి చేయాలి. నీటి వినియోగానికి పరిమితులు పెట్టాలి. నీటి పునర్వినియోగ సాంకేతికతలను అమలు చేయాలి. స్థానిక సమాజాలతో చర్చించి, వారి అవసరాలను గౌరవించాలి. డేటా రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. డిజిటల్ శక్తి అభివృద్ధికి దోహదపడుతుంది. కానీ అది ప్రకృతి, సమాజాన్ని దెబ్బతీయకూడదు. అభివృద్ధి మరియు పర్యావరణం మధ్య సమతుల్యత సాధించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత. డేటా సెంటర్లు దేశ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది కావచ్చు. అయితే సరైన నియంత్రణలు లేకపోతే అవే భవిష్యత్తులో కొత్త సంక్షోభాలకు కారణమయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్త, ప్రణాళిక, పారదర్శకత ... ఈ మూడు సూత్రాలపైనే భారత్ తన డేటా భవిష్యత్తును నిర్మించుకోవాలి.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# భారత్‌లో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్– మానవ వికాసానికి మార్గదర్శి కావాలి!




ఆధునిక సాంకేతిక యుగానికి కొత్త అగ్ని పరీక్ష–ఈ నెల 16 నుంచి 20 తేదీల వరకు ఢిల్లీలోని భారత్ మండపం లో కృత్రిమ మేధ (ఏఐ) పై అంతర్జాతీయ స్థాయి సదస్సు జరగనుంది. విద్యుత్ ఆవిష్కరణ తర్వాత ప్రపంచ వ్యవస్థలను అంతగా ప్రభావితం చేస్తున్న సాంకేతిక విప్లవం ఏదైనా ఉంటే, అది కృత్రిమ మేధ(ఏఐ)నని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.ఈ సదస్సులో ప్రపంచ ప్రభుత్వాధినేతలు, పరిశ్రమల అగ్రగాములు, ప్రముఖ కంపెనీల సీఈఓలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, అలాగే ఐక్యరాజ్య సమితి(United Nations)ప్రధాన కార్యదర్శి స్థాయి నాయకత్వం పాల్గొనను న్నారు. సుమారు 700కి పైగాశక్తివంతమైన సెషన్లు నిర్వహించనున్న ఈ సమ్మిట్ కేవలం సాంకేతిక చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా,నైతికత–నియంత్రణ–ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలపై కూడా దృష్టి సారించు చుంది. డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు, అంకుర సంస్థల విస్తరణ, గ్లోబల్ ఆర్థిక అనుసంధానం వంటి అంశాల నేపథ్యంలో ఈ సమ్మిట్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ప్రపంచ సాంకేతిక నాయకత్వంలో భారత్ కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఈ చర్చలు సాగనున్నాయి.

### అవకాశాల విస్తృతి–ఏఐ అభివృద్ధి దిశలో..

కృత్రిమ మేధ వినియోగం ప్రస్తుతం విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమ, రక్షణ, పరిపాలన అంతరిక్ష పరిశోధన తదితర అన్ని రంగాల్లో వేగంగా విస్తరిస్తోంది. 2023–24లో ఏఐపై భయాలు, అనుమానాలు,సంచలన వ్యాఖ్యలు ఎక్కువగా వినిపించాయి.అయితే 2025–26 నాటికి ఆ చర్చలు అవకాశాల వైపు మళ్లాయి.కానీ భయం తగ్గిందని– ప్రమాదం తగ్గిందని భావించడం తగదు. వాస్తవానికి సాంకేతిక సామర్థ్యం పెరిగిన కొద్దీ ముప్పు కూడా పెరుగుతుంది. అందుకే వేగవంతమైన ఆవిష్కరణల మధ్య బాధ్యతాయుత ప్రణాళిక అవసరం.అణుశక్తి విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడి నట్లే, వినాశనానికి కూడా కారణమైందని చరిత్ర చెబుతోంది. అదే విధంగా కృత్రిమ మేధ కూడా ద్విముఖ కత్తిలాంటిది. ఇది ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచి ఆర్థికాభివృద్ధికి దోహదం చేయగలదు. ఆరోగ్యరంగంలో ముందస్తు నిర్ధారణలు, వ్యవసాయంలో దిగుబడి అంచనాలు, పాలనలో పారదర్శకత – – ఇవన్నీ ఏఐ ద్వారా సాధ్యమవుతున్నాయి.అయితే డేటా ఆధిపత్యం, వనరుల కేంద్రీకరణ, నైపుణ్య మానవ వనరుల నియంత్రణ వంటి అంశాలు కొత్త అసమానతలకు దారితీసే ప్రమాదం ఉంది. "మానవాళి శ్రేయస్సు" పేరుతో వనరుల దోపిడీ జరిగే అవకాశాన్ని విస్మరించరాదు.అందుకే ఈ సమ్మిట్‌లో నైతిక ప్రమాణాలు, పారదర్శకత, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించడం అత్యవసరం.

### ఐదు ప్రధాన ముప్పులు – జాగ్రత్తల దిశగా అడుగులు

ఈ శక్తివంతమైన ఏఐ వ్యవస్థలు ఒక దేశం లేదా కార్పొరేట్ సంస్థ చేతుల్లో కేంద్రీకృతమైతే, ఐదు రకాల ముప్పులు ఎదురయ్యే అవకాశం ఉంది:

### స్వయం ప్రతిపత్తి ముప్పు

- స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరిన ఏఐ వ్యవస్థలు ఆయుధాలు, సైబర్ ఆపరేషన్లు, రక్షణ వ్యవస్థలను నియంత్రించే స్థితికి వస్తే జాతీయ భద్రతకు తీవ్రమైన సవాలు అవుతాయి.
- విధ్వంసక వినియోగం ఉగ్రవాద గుంపులు లేదా దుష్ట శక్తులు ఏఐని జీవ ఆయుధాల తయారీ, భారీ సైబర్ దాడులు వంటి కార్యక్రమాలకు వాడితే ఊహించలేని నష్టం సంభవించవచ్చు.
- అధికార కేంద్రీకరణ ఒక నియంతృత్వ ప్రభుత్వం లేదా కార్పొరేట్ దిగ్గజం ఏఐ ఆధిపత్యాన్ని సాధిస్తే ప్రపంచ భౌగోళిక రాజకీయ సమతుల్యత దెబ్బతింటుంది.
- ఆర్థిక అల్లకల్లోలం ఏఐ ఉత్పాదకత పెంచినా, భారీ నిరుద్యోగం, సంపద కేంద్రీకరణ, సామాజిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది.

### పరోక్ష సామాజిక ప్రభావం

సాంకేతిక మార్పుల వేగాన్ని సమాజం తట్టుకోలేక అస్థిరతకు లోనయ్యే అవకాశం ఉంది. పౌరహక్కులు, గోప్యత, వివక్ష వంటి అంశాలు గంభీర చర్చకు వస్తాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు "సర్జికల్ ఖచ్చితత్వం"తో నియంత్రణలు రూపొందించాలి. ఆవిష్కరణలను అడ్డుకోకుండా, ప్రమాదాల ను మాత్రమే నియంత్రించే విధంగా చట్టాలు ఉండాలి. కంపెనీల స్వచ్ఛంద బాధ్యతతో పాటు చట్టపరమైన కట్టడి కూడా అవసరం.

### మానవీయ విలువలే(ఏఐ) మార్గదర్శిని కావాలి..

ఆధునిక సాంకేతికత స్వతహాగా మంచిదీ(చెడ్డదీ)కాదు.దాన్ని వినియోగించే మనిషి నైతిక విలువలపై దాని దిశ ఆధారపడి ఉంటుంది.కృత్రిమ మేధ కూడా అలాంటిదే.భారత్‌లో జరగనున్న ఈ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రపంచానికి ఒక నైతిక విలువలతో కూడిన దిశానిర్దేశం ఇవ్వగల వేదికగా నిలవాలి. సామ్రాజ్యవాద, కార్పొరేట్ స్వార్థాలను నియంత్రిస్తూ,పారదర్శకత–పర్యవేక్షణ–సహకారం సమానత్వం అనే నాలుగు స్తంభాలపై అంతర్జాతీయ కార్యాచరణ రూపుదిద్దు కోవాలి.ప్రపంచ శాంతి, సమగ్ర అభివృద్ధి, మానవ వికాసం– ఇవే ఈ సదస్సు యొక్క పరమావధిగా నిలవాలి. అణుశక్తి మానవాళిని రక్షించగలదా, నాశనం చేయగలదా అన్నది మన నిర్ణయాలపై ఆధారపడ్డట్లే, కృత్రిమ మేధ భవిష్యత్తు కూడా మన చేతుల్లోనే ఉంది.ఈ అగ్ని పరీక్షలో మానవీయ విలువలు గెలవాలి. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుచున్న చర్చలు ప్రపంచ శాంతికి, సమతుల అభివృద్ధికి, బాధ్యతాయుత సాంకేతిక భవిష్యత్తుకు నాంది పలకాలనే ఆకాంక్షతో...



మేకిరి దామోదర్
సామాజిక విశ్లేషకులు
వరంగల్ 9573666650

# ఆసుపత్రిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రోగులకు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ మెడికల్ వార్డులను సందర్శించి, రోగులు , వైద్య అధికారుల తో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత తదితర విషయాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని. జనరల్ ఆసుపత్రిని రాష్ట్రం లోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తీర్చి దిద్దాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ ముందుగా ఎమర్జెన్సీ మెడికల్ వార్డును సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకే పడకపై ఇద్దరు రోగులు ఉండటాన్ని గమనించి, వారికి ఎందుకు వేరు వేరు బెడ్లు ఇవ్వలేదని సిబ్బందిని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వార్డులో 24 గంటలు ఎంత మంది వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారని అడగగా, ఇద్దరు చీఫ్ మెడికల్ ఆఫీసర్లు సేవలందిస్తున్నారని అధికారులు తెలిపారు. తదుపరి ఐసీయూ విభాగాన్ని సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. ఆర్థోపెడిక్ విభాగంలో రోజుకు ఎన్ని శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని



ప్రశ్నించగా, రోజుకు 3 నుంచి 5 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. మోకాలి సంధి మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయా అని అడగగా, ఇప్పటివరకు ఒకటి మాత్రమే నిర్వహించామని వైద్యులు తెలిపారు. మరమ్మత్తులలో ఉన్న చెల్లింపు గదులను పరిశీలించిన కలెక్టర్, వినియోగంలో లేని పడకలను గదుల్లో కుప్పగా పెట్టిన దానిని గమనించి వాటిని కండెం చేసి కొత్త పడకలు తెప్పించాలని సూచించారు. ఏడాది నుంచి మరమ్మత్తులు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్యాన్లు, లైట్లు ఎందుకు పనిచేయడం లేదని, టాయిలెట్లు ఎన్ని మరమ్మత్తుల్లో ఉన్నాయని, నీటి నల్లాల కనెక్షన్లు ఎందుకు ఇవ్వలేదని, ఎలక్ట్రికల్ , ప్లంబింగ్ పనులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. 18 టాయిలెట్లు మరమ్మత్తుల్లో ఉన్నాయని, నిధుల లేమి కారణంగా 32 చెల్లింపు గదుల మరమ్మత్తులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. వెంటనే ఎలక్ట్రికల్, ప్లంబింగ్, డ్రైనేజీ పనులను పూర్తి చేసి వచ్చే వారంలోగా చెల్లింపు గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆసుపత్రి లోని జనరల్ మెడిసిన్ కారిడార్‌లో పాడైన కుర్చీలు, చెత్తను ఎలక్ట్రికల్ గదిలో కుప్పగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని తొలగించి, ఆసుపత్రిలో ప్రతి మూల కూడా శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో మహిళా మెడికల్ వార్డును సందర్శించిన కలెక్టర్, ఆత్మహత్యాయత్నం చేసిన రోగులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. లక్ష్మి అనే వికలాంగురాలితో మాట్లాడగా, తనకు , తన భర్తకు వికలాంగ పింఛన్ నిలిపివేశారని తెలిపింది. దీనిపై వెంటనే సంబంధిత అధికారులను చర్యలు తీసుకుని వారికి పింఛన్ పునరుద్ధరించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న మైత్రి ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ను సందర్శించి ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రసూతి విభాగం కారిడార్‌లో పావురాల విసర్జన కనిపించడంతో పైకప్పుకు నెట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పావురాలు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రతి మూల పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి వంటశాలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రోగులకు ఆహారం అందిస్తున్నారా అని అడిగారు. రోజూ సుమారు 450 మంది రోగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందిస్తున్నామని పోషకాహార నిపుణురాలు తెలిపారు. ఆహార నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, తరచుగా ఆహార నాణ్యత పై రోగుల నుండి అభిప్రాయాలను సేకరించి సేవలను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. సునీల్ కుమార్, సీనియర్ వైద్యురాలు డా. మాధవి, ఇతర డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డి హత్యకేసులో న్యాయం చేయండి

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి హత్య కేసులో న్యాయం జరిగేలా చూడాలని, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ని కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,జిల్లా ఎస్పి సునీతా రెడ్డి తో భేటీ అయి పలు అంశాలు వారి దృష్టికి తీసుకువచ్చారు. చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి బి.ఆర్.ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,హత్య జరిగి రెండు సంవత్సరాలు గడిచిపోయిందని,అధికారులు మారిపోతున్నారు కానీ శ్రీధర్ రెడ్డి కుటుంబానికి న్యాయం జరగడం లేదని,ఇట్టి కేసులో విచారణ వేగవంతం చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రత్యేక పరిస్థితుల్లో కింది స్థాయి అధికారులు ఒత్తిడులకు, ప్రభావితమై మా పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం, అవసరం లేకున్నా వేధించడం చేస్తున్నారని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన ఎస్.పి. నిష్పక్షపాతంగా,చట్టబద్ధంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.ఎస్.పి ని సన్మానించిన పెబ్బేరు నాయకులు.జిల్లా ఎస్.పి సునీతా రెడ్డి ని నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్స్, మాజీ చైర్మన్ కరుణశ్రీ,శివప్రసాద్ రెడ్డి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కర్రీస్వామి, శివరామ్ రెడ్డి, దొడ్ల.రాములు,ఎద్దుల.సాయి కుమార్,జాత్రు నాయక్,పానుగంటి. విజయ్ మోహన్,ఎం.రమేష్, టి.కురుమయ్య, అబ్దుల్.మహమూద్,సయ్యద్.జమీల్,చిట్యాల.రాము,తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల పట్ల బాధ్యతగా ఉండాలి



**అచ్చంపేట, ఫిబ్రవరి 19 (జనవరి సాక్షి) :** మూగ జీవాలు, జంతువుల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. జ్ఞాన శేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో ప్రజలకు జంతు సంరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జ్ఞాన శేఖర్ మాట్లాడారు. గృహాలలో పెంపుడు కుక్కలు, ఇంటిదగ్గర పెంచుకునే ఆవులు, గేదెలు మేకలు, గొర్రెలు. కోళ్లను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జంతువుల పట్ల క్రూరత్వం ప్రదర్శించేవారికి జంతు సంక్షేమ సంస్థ అధికారి ద్వారా వర్తించే శిక్షలు, జరిమానాలను గురించి వివరించారు. ముఖంగా మూగజీవాల (జంతువుల) పట్ల సద్భావంతో మెలగాలని సూచించారు. కుక్క కాటు వలన సంక్రమించే రాబిస్ లాంటి వ్యాధులకు సంబంధించి వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో ఇప్పించాలని, జంతు సంరక్షణ తమ కర్తవ్యంగా భావించాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యులు సుష్మ శ్రీ, రాజు, బుచ్చమ్మ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ కుమార్, ఎఫ్ డి ఓ చంద్రశేఖర్, ఉన్నారు.

# విలువలతో కూడిన విద్యే దేశ సమగ్రతకు పునాది

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** విలువలతో కూడిన విద్య, నైతికత దేశ సమగ్ర అభివృద్ధికి కీలకమని గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల వినియోగం పెరగడంతో విద్యార్థుల ప్రత్యక్ష అనుభవాలు, కార్యకలాపాలు తగ్గిపోతున్నాయని, అందువల్ల ప్రత్యక్ష కార్యక్రమాలు విద్యార్థులకు అత్యవసరమని ఆయన అన్నారు. గురువారం జీడిమెట్లలో బీడీఎల్ ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా కేంద్రానికి గవర్నర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి మధ్యలో ఈ శిక్షణా కేంద్ర నిర్మాణం జరగడం విశేషమన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో పాటు రెడ్ క్రాస్, ఎన్‌సీసీ వంటి సంస్థలతో భాగస్వామ్యం ద్వారా దేశ బలోపేతానికి యువతను సిద్ధం చేయాలని సూచించారు. కేవలం డాక్టర్లు, ఇంజనీర్లు తయారు చేయడం కాకుండా బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడం విద్య లక్ష్యంగా ఉండాలని గవర్నర్ తెలిపారు. నేటి తరం పిల్లలు ఫోన్ స్క్రీన్‌లకే పరిమితమవుతున్న నేపథ్యంలో వారిని ప్రాపంచిక జ్ఞానంతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాసంస్థలు ప్రణాళికాబద్ధంగా క్రీడలు, చర్చలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే విద్యార్థులు దేశాభివృద్ధికి వనరులుగా మారతారని పేర్కొన్నారు. బీడీఎల్ సహకారంతో నిర్మించబడుతున్న ఈ కేంద్రానికి "బాడెన్ పావెల్ మెమోరియల్ హాల్" అనే పేరు పెట్టడం ఆనందదాయకమన్నారు. ఈ క్యాంపస్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరికీ ఉపయోగపడే గొప్ప శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ మాట్లాడుతూ దేశ సేవకు యువతను సిద్ధం చేసే వేదికగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పనిచేస్తోందన్నారు. గతంలో 17,500 మంది మాత్రమే సభ్యులుగా ఉండగా ప్రస్తుతం అదనంగా 36 వేల మంది విద్యార్థులు చేరడం సంతోషకరమన్నారు. శిక్షణా కేంద్ర నిర్మాణాన్ని రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేసి శిక్షణ




శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్, జాయింట్ సెక్రటరీ డా. బి.ఎస్. శర్మ, బీడీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ గాయత్రి ప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్ - వెల్‌నెస్ ఎక్స్‌పోకు విశేష స్పందన



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడోత్సవాల సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్‌నెస్ ఎక్స్‌పోకు పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో సందర్శకులు ఎక్స్‌పోను సందర్శించి ఆరోగ్యం పట్ల అవగాహనను కలిగించుకుంటున్నారు. ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, ఫిట్‌నెస్ పరికరాలు, యోగా - వెల్‌నెస్ సేవలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, ఆధునిక పోలీసింగ్ టెక్నాలజీలకు సంబంధించిన పలు స్టాల్స్ వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ స్టాల్‌లో ఆధునిక ట్రాఫిక్ అమలు పరికరాలు, డ్రంకెన్ డ్రైవ్ గుర్తింపు యంత్రాలు, స్పీడ్ లేజర్ గన్స్, బాడీ ప్రొటెక్షన్ సామగ్రి వంటి పరికరాలను ప్రదర్శించి వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. జైళ్ల శాఖ తయారు చేసిన ఉత్పత్తులు, ప్రత్యేక ఆపరేషన్ పరికరాలు, పోలీసింగ్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరికరాల ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. పోలీస్ విధుల్లో ఉపయోగించే రక్షణ సామగ్రి, టెక్నాలజీ ఆధారిత పరికరాలపై సిబ్బంది, కుటుంబ సభ్యులకు ప్రత్యక్ష వివరణలు ఇస్తున్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమం, జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. క్రీడోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన పోలీస్ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని ఆహుతుల నుండి అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఎక్స్‌పో శనివారం (ఈ నెల 21) వరకు కొనసాగనుంది.

## మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట



**ఉప్పల్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ మరియు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకాల ద్వారా మైనారిటీ వర్గాల జీవనోపాధి మెరుగుపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ముస్లిం ఫకీర్/దూదేకుల మరియు ఇతర బలహీన ముస్లిం మైనారిటీలకు చెందిన 5 మంది లబ్ధిదారులకు మోపెడ్ (ఈ-బైక్)లను పంపిణీ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద 35 మంది మైనారిటీ మహిళలకు రూ.50 వేల చొప్పున 100 శాతం సబ్సిడీపై ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో అందజేశారు.ఇదే కాకుండా ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం కింద మహిళలకు కుట్టు మిషన్లు అందించడం, మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల ప్రారంభానికి వర్క్ ఆర్డర్లు జారీ చేయడం వంటి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు మైనారిటీల ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అకిటి ఆగం రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్, విట్టల్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, సర్ఫరాజ్, వంశీ, అఫ్జల్ భాయ్, అన్వార్, ఫహీమ్, హుస్సేన్ నాగూరు బాషా, అల్లా బాషా, మౌలానా, నవీసబ్, మస్తాన్ అన్వార్ బాషా, మల్లికార్జున, సిద్ధమా తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో 24 గంటల వైద్య సేవలు



**అల్లాదుర్గం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తెలిపారు. గురువారం అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్య సిబ్బంది తో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు, రోజువారి సిబ్బంది సేవలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో త్వరలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంచి 24 గంటల సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీనికోసం యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగా పూర్తిస్థాయిల సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. అలాగే ఆస్పత్రిలో నిఘా నేత్రాలు అందుబాటులోకి తెచ్చి జిల్లా జిల్లా కలెక్టర్, డిఎంహెచ్వో కార్యాలయానికి అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని లేనియెడల చర్యలు తప్పన్నారు. ఆసుపత్రిలో, డాక్టర్, సిబ్బంది మధ్య సమన్వయ లోపం గుర్తించామని వైద్య సేవల విషయంలో ఎవరికి మినాయింపు లేదని, డాక్టర్ తో పాటు, వైద్య సిబ్బందికి వారం రోజు లోపు తీరు మారకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి అనిలా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో సెంట్రల్ జోన్ వైస్‌ఛాన్స్‌లర్ల సదస్సు..

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- దక్షిణాది రాష్ట్రాల నుండి 100పైగా హాజరైన వైస్ చాన్స్‌లర్లు...

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీలో సెంట్రల్ జోన్ వైస్ ఛాన్సలర్ల సదస్సు(ఏఐయూ) గురువారం యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమయింది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్(ఏఐయూ) సహకారంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ ఆధారిత ఉన్నత విద్యా సంస్థల నిర్మాణం" అనే అంశం యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ రెండు రోజుల 'సెంట్రల్ జోన్ వైస్ ఛాన్సలర్ల సదస్సుకు' ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి 100 మందికి పైగా వైస్ ఛాన్సలర్లు,ఏఐయూ ప్రతినిధులతో పాటు ఏఐసిటీఈ, నాక్, ఐసిఏఆర్ వంటి ఉన్నత సంస్థల ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీల కలయిక కేవలం శాస్త్రీయ పురోగతి మాత్రమే కాదని... నేటి విద్యా వ్యవస్థకు అత్యంత అవసరమని స్పష్టం ఆయన అన్నారు. విశ్వవిద్యాలయాలు కేవలం సాంకేతికతను వినియోగించుకునేవిగా మాత్రమే ఉండకూడదని




సూచించారు. భారతీయ నైతికత, విలువలను ప్రతిబింబించేలా స్వదేశీ ఏఐ పరిష్కారాలను రూపొందించే రూపకర్తలుగా విద్యా సంస్థలు ఎదగాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో సాంకేతికత పరిణామక్రమాన్ని వివరించిన ఆయన చివరి వ్యక్తి వరకు సాంకేతికత ఫలాలు అందించాలని సూచించారు. ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ... విద్యార్థులను భావి సాంకేతికతకు సిద్ధం చేయాలని ఆకాంక్షించారు. విద్యావేత్తలు కేవలం జ్ఞానాన్ని అందించేవారిగా కాకుండా 'ఇంటెలిజెన్స్ ఆర్కిటెక్ట్స్'గా మారాలని ఆయన సూచించారు. ఉస్మానియాలోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్' ను స్మార్ట్ సిటీలు, మేధో రవాణా వ్యవస్థలు, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాల కోసం జాతీయ స్థాయి హబ్‌గా పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఇండియా ఏఐ మిషన్, వికసిత్ భారత్ 2047, స్మార్ట్ సిటీస్ మిషన్ వంటి జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తుందని వివరించారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధిని లక్ష్యాల సాధనలో ఈ చర్యలు భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ఉన్నత విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటం మయంగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఏఐయూ అధ్యక్షుడు ప్రొఫెసర్ వినయ్ కుమార్ పాఠక్ మాట్లాడుతూ... రేపటి భారత నాయకులను ప్రపంచ వేదికపై నిలబెట్టడానికి ఏఐ ఆధారిత పరిశోధనలు ఎంతో అవసరమని తెలిపారు. ఏఐయూ సెక్రటరీ జనరల్ డాక్టర్ పంకజ్ మిట్టల్ మాట్లాడుతూ... విద్యా సంస్థల పాలనలో ఏఐని సమర్థవంతంగా, నైతిక విలువలతో ఎలా ఉపయోగించాలో ఈ సదస్సు దిశానిర్దేశం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా 'యూనివర్శిటీ న్యూస్' ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వివిధ విభాగాల డీన్లు, ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు మరియు అంతర్జాతీయ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ పుట్టినరోజు వేడుకలు



**ఫరూఖ్‌నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం లోని బూర్గుల గ్రామము లో ఛత్రపతి శివాజీ పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు, పరిపాలకుడు. ఫిబ్రవరి 19, 1630న శివనేరి కోటలో జన్మించిన శివాజీ, తల్లి జిజాబాయి, తండ్రి షాహాజీ భోంస్లేల మార్గదర్శకత్వంలో చిన్న వయస్సులోనే తోర్నా కోటను గెలిచి, గెరిల్లా యుద్ధతంత్రం (గోరిల్లా వార్‌ఫేర్) ద్వారా మొఘల్, బీజాపూర్ సుల్తానులను ఎదిరించి స్వరాజ్యాన్ని నెలకొల్పారు. ఫిబ్రవరి 191930లో పూణే సమీపంలోని శివనేరి దుర్గంలో జన్మించారు. తల్లి జిజాబాయి, తండ్రి షాహాజీ భోంస్లే,తాను 16 ఏళ్ల వయస్సులోనే తోర్నా కోటను స్వాధీనం చేసుకుని, రాజ్గఢ్, కొండన, పురందర్ కోటలను గెలుచుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ సంతోష్ కుమార్ గౌడ్, పవన్ కుమార్, హరీశ్వర్, సత్యనారాయణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హరికృష్ణ గౌడ్ పుల్లని జంగయ్య రామ్ జంగయ్య బిజెపి నాయకులు కృష్ణ,టీఎన్జీవో ప్రచార కార్యదర్శి పూలే శ్రీహరి మాజీ సర్పంచ్ పరుశురాం, రాజు శ్రీకాంత్,పెంటయ్య, తిరుపతి,మల్లేష్, యువకులు, గ్రామా పెద్దలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య



**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి కాపీయింగ్, మాల్ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు.గురువారం ఐడి ఓసీలోని సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఇంటర్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరిండెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి కాపీయింగ్, మాల్ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను తప్పనిసరిగా తనిఖీలు చేసి పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని, ఎవరూ తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీ పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వాచ్ లు అనుమతించకపోవడం వలన ప్రతీ పరీక్ష హాలులో గోడ గడియారాలు అమర్చాలని తెలిపారు.పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో చేరుకునేలా సూచనలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల కోసం 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాల ద్వారా 6,216 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 6,437 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 10 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ విష్కరణ



**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా సంగారెడ్డి మండలం,పసల్వాది గ్రామంలోని చత్రపతి శివాజీ విగ్రహాన్ని ,ప్రగతి యువజన సంఘం అధ్యక్షతన, కీర్తిశేషులు , రాజ నందిని దేవి , జ్ఞాపకార్థంగా, పట్నం మాణిక్యం సహకారంతో, శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీర పుత్రుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు రాజ నీతిజ్ఞుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు తల్లి భారతావని రక్షణకై జన్మించిన రుద్రంశుడు ఆయన జననం తల్లి భవాని మాత వరం,అని అన్నారు. ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- ఫిబ్రవరి 23 చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్



**మక్తల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** పెండింగ్ పరితోషకాలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 23న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్, ఆశా యూనియన్ నాయకురాలు అమీనా, యశోద తెలిపారు. గురువారం మక్తల్ మండలంలోని కర్ని పి.హెచ్.సి వైద్య అధికారి తిరుపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రతినెల రెగ్యులర్ గా పరితోషకాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. లెప్రసీ బిల్లులు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 18 వేలు రూపాయలు అమలు చేయాలని కోరుతూ జరిగే కోటి కమిషనరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆశా కార్యకర్తలు కు పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పి ఎస్ సి నాయకురాలు అమ్మిన బేగం, యశోద, ఇందిరమ్మ, అనురాధ, సుజాత, లక్ష్మి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి

- బిఆర్ఎస్ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి



**తూప్రాన్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** వివేకానందుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని చెడుని విశ్వరించి మంచి కోసం దేశ రక్షణ సంరక్షణ కోసం ప్రతి పౌరుడు ముందుకు సాగాలని బిఆర్ఎస్ నాయకులు వంటేరు విజయవర్ధన్ రెడ్డి తెలిపారు. మండలం లోని కిష్టాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని విగ్రహ దాత గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి తనయుడు వంటేరు విజయవర్ధన్ రెడ్డి సర్పంచ్ హిమబిందు శ్రీశైలం తో కలిసి ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. చత్రపతి శివాజీ 396 జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. హిందూ ధర్మ స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని, చెడును పూర్తిగా విస్మరించి మంచి కోసం దేశ సంరక్షణ కోసం ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. ఉమ్మడి మండలంలో త్వరలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తానని ఆయన తెలిపారు. కిష్టాపూర్ యువత కు కోసం రెండు రోజుల్లో క్రికెట్ కిట్ అందజేస్తానని విజయవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హిమబిందు శ్రీశైలం, ఉప సర్పంచ్ రవి, మాజీ జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, మల్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, శివాజీ యూత్ సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ..

### తెల్లాపూర్‌లో విగ్రహానికి పూలమాలలు వేసిన కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రాపురం, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** ధైర్య సాహసాలకు ప్రతీక,దేశ సమైక్యతకు నిలువెత్తు నిదర్శనం ఛత్రపతి శివాజీ పరిపాలన అని పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు గురువారం శివాజీ జయంతిని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ డివిజన్ లోని తెల్లాపూర్ గ్రామంలో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని విగ్రహాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించి . స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజ్‌కు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. ప్రజల స్వాభిమానం, ఆత్మగౌరవం కాపాడేందుకు ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సినదని తెలిపారు. సమాజంలో న్యాయం, ధర్మం, సమానత్వం కోసం శివాజీ మహారాజ్ కట్టుబడి పనిచేశారని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. గ్రామంలో దేశభక్తి వాతావరణం నెలకొంది.

## గొప్ప పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ

- జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



**శివ్వంపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** సనాతన ధర్మం పరిరక్షణ కోసం ప్రతినిత్యం పరితపించిన గొప్ప పోరాట యోధుడు, మొఘల్ సామ్రాజ్యాలను ఎదిరించిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో బీజీఆర్ యువసేన ఆధ్వర్యంలో బండారి సంతోష గంగాధర్ సారథ్యంలో గురువారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలకు సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో సుహాసిని రెడ్డి మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ యోధుడు ఛత్రపతి శివాజీ అనీ నేటి యువతకు ఆయన సేవాలు స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయసాధనకు నిత్యం కృషి చేయాలనీ సుహాసిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారావు, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, రూప్లాతాండ సర్పంచ్ కిషన్ నాయక్, రాధాకృష్ణ, శ్రీశైలం యాదవ్, డాక్టర్ సంద్ర సుదర్శన్, ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, కుమ్మరి నాగరాజు, బండారి నాగేందర్, సాయి కిరణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తా..

- విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్



**మిడ్జిల్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న విద్యాభివృద్ధిలో భాగంగా పేద విద్యార్థుల ను దృష్టిలో ఉంచుకొని. మిడ్జిల్ మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరుకు కృషి చేస్తానని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్. అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరుపై విద్యార్థులను. గ్రామస్తులను. అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. విద్యాభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ప్రవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. మిడ్జిల్ మండల కేంద్రానికి తెలంగాణ పబ్లిక్ స్కూలు మంజూరు చేయించే బాధ్యత విద్యా కమిషన్ గా నేను హామీ ఇస్తున్నాను అని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు. విద్యార్థులకు మంచి విద్యను బోధించి ప్రథమ స్థానంలో ఉంచాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్లో మంజూరు విషయంలో విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ స్వామి ఇవ్వడంతో మిడ్జిల్ మండల ప్రజలు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ యువకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు

- జిల్లా విద్యుత్ శాఖ అధికారి (ఎస్ఈ) తిరుపతి రావు



**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** పెద్దమందడి గ్రామీణ ప్రాంతాలలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రజా బాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని జిల్లా విద్యుత్ శాఖ (ఎస్ఈ) తిరుపతిరావు అన్నారు. గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా పెద్దమందడి మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామంలో పర్యటించారు.డిఈ శ్రీనివాస్,ఏఈ లక్ష్మణ్ నాయక్, స్థానిక సర్పంచ్ పెంటన్న యాదవ్ తో కలిసి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కాలనీ తిరిగి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. విద్యుత్ స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండి వైర్లు కిందికి వేలాడే తీగల మధ్య కొత్త స్తంభాలు త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లో వోల్టేజ్ సమస్యను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే గ్రామానికి కొత్త ట్రాన్స్ఫార్మర్ కూడా మంజూరు చేస్తామని తెలిపారు. గుర్తించిన సమస్యలన్నీటిని నెలలోపు పూర్తిచేయాలని ఏఈ లక్ష్మణ్ నాయక్ ను ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ కు సంబంధించి ఏ సమస్య ఉన్న ఉన్నతాధికారులకు తెలిపేందుకు జిల్లా స్థాయిలో 1912 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కురుమన్న, మాజీ సర్పంచ్ భర్త మద్దిలేటి,లైన్మెన్ నరసింహ,వార్డ్ మెంబర్ మోజర్ల రాములు యాదవ్,వెంకటేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో అందుబాటులోకి వైకుంఠ రథం

**జడ్చర్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కష్ట కాలంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేందుకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గొప్ప సంకల్పాన్ని తీసుకున్నారు. పట్టణంలో ఎవరైనా మరణించి నప్పుడు, మృతదేహాన్ని స్మశాన వాటికకు తరలించే క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే, మున్సిపల్ యంత్రాంగంతో మాట్లాడి ప్రత్యేకంగా ఒక వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. మున్సిపల్ కమిషనర్, పాలకవర్గ సభ్యుల సమన్వయంతో సిద్ధమైన వాహనం నేటి నుండే పట్టణ ప్రజల సేవార్థం అందుబాటులోకి వచ్చింది.



అంతిమ యాత్రకు వాహనం దొరక్క ఇబ్బంది పడుతున్న కుటుంబాల గోడును గమనించి ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ యంత్రాంగం ఈ వాహనాన్ని ప్రత్యేకంగా కేటాయించి, నేటి నుండే సేవలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా పని చేస్తున్నామని, ఈ వైకుంఠ రథం సేవలు ఊరట నిస్తాయని మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణ పరిధిలో ఎవరికైనా ఈ సేవలు అవసరమైతే 6281139215 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

## వ్యవసాయ రంగ బలోపేతానికి డీలర్లకు డిప్లమో శిక్షణ

- జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య

**సంగారెడ్డి, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** వ్యవసాయ రంగ బలోపేతానికి డీలర్లకు డిప్లమో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో డీలర్ల సామర్థ్యవృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న “డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్” కార్యక్రమం గురువారం పిడి, ఆత్మ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ శాఖలో ఏఈవోలు, ఏవోలు వంటి సిబ్బంది ఉన్నప్పటికీ ప్రతి రైతు వరకు సమగ్ర అవగాహన చేరడానికి పారా ఎక్స్టెన్షన్ పర్సనల్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు వ్యవసాయ రంగంలో కీలక సలహాదారులుగా వ్యవహరించగలరని, ఈ డిప్లమో కార్యక్రమం ద్వారా వారి పరిజ్ఞానం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమానికి స్వచ్ఛందంగా నమోదు చేసుకుని ముందుకు వచ్చిన డీలర్లను అభినందిస్తూ, 48 సెక్షన్లలో ట్రైనర్లు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అన్ని సెషన్లను క్రమంగా హాజరై, వినడంతో పాటు పరస్పర చర్చల ద్వారా మరింత జ్ఞానం సంపాదించుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం, నానో వ్యవసాయ సాంకేతికతలను విస్తరించడం, కొత్త వంగడాలు, కొత్త పంట రకాలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటలపై సరైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రైతులు తమ సందేహాల నివృత్తి కోసం ముందుగా డీలర్లను సంప్రదిస్తారని, అందువల్ల ముందస్తు పరిజ్ఞానం కలిగి ఉండటం ద్వారా రైతులకు




సముచిత సలహాలు, సూచనలు ఇవ్వగలరని అన్నారు. తద్వారా లాభదాయక పంటల సాగు వైపు రైతులను దారితీసే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డీలర్లు, ట్రైనర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారత నావికా దళంలో అగ్నివీర్ ఉద్యోగాల దరఖాస్తులకు అవకాశం

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** దేశసేవ చేయాలనుకునే యువతకు భారత నావికా దళంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ – 2026 కింద, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు. అర్హులైన యువత ఎటువంటి ఆన్ లైన్ దరఖాస్తుల చేసుకోకుండానే, నేరుగా ఈ రిక్యూట్మెంట్ ర్యాలీలో పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనే వారు, అన్ని ధృవీకరణ, విద్యార్హత పత్రాల ఒరిజినల్ కాపీలతో పాటు, ఆరు సెట్ల జిరాక్స్ కాపీలు, పది పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకెళ్లాలి అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో మహిళా అభ్యర్థులకు మార్చి తొమ్మిదో తేదీన, అలాగే.. పదిహేనో తేదీన పురుష అభ్యర్థులకు ఎంపిక నిర్వహిస్తారు అని వివరించారు. అర్హతలు, మరిన్ని స్పష్టమైన వివరాలకై అధికారిక వెబ్‌సైట్ https://agnipathpayu.cdac.in ను సందర్శించాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈక్రమంలో చేపట్టిన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఒకే చోట సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈక్రమంలో పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.


# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం




- వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా కోర్ట్ హాల్ ముందు 'షేర్ ' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని' జెండా ఊపి ప్రారంభించి, సంస్థ రూపొందించిన అవగాహన కరపత్రాలను వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. "చట్ట ప్రకారం వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండి ఉండాలని స్పష్టం చేశారు. ఈ వయస్సు కంటే తక్కువ ఉన్న వారికి పెళ్లి చేయడం నేరమని, ఒకవేళ బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులు, బంధువులతో పాటు దానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ నేరస్తులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో 'షేర్ ' ఎన్జీవో చేస్తున్న కృషిని అభినందించారు. చిన్నారులకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ప్రచార రథం పై ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో భాగంగా సంతకాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ , షేర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ శిరీష , కమ్యూనిటీ మొబైలైజర్స్ గ్యానేశ్వరి, జమున చామంతి, జగన్, కల్పన, ప్రశాంతి, గాయత్రి, ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి పొందిన భవిత సెంటర్ విద్యార్థులు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** వరంగల్ ఎల్ బి నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మౌలాలి ప్రాంగణంలో గల భవిత సెంటర్ లో పదవ తరగతి చదువుతున్న మేడవాక వాగ్దేవి అదే విధంగా ఏడవ తరగతి చదువుతున్న చంద్రగిరి రీషికేశ్ రాష్ట్ర స్థాయిలో రాణించి బహుమతులు కైవసం చేసుకున్నందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 17న హైదరాబాద్ దోమల గూడ లోని ప్రభుత్వ వ్యాయామ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వార్యాన రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన విధ్యార్థుల గేమ్స్ మీట్ లో డిస్కస్ త్రో లో మేడవాక వాగ్ధేవి బహుమతి సాధించగా,షాట్ పుట్ లో చంద్రగిరి రిషి కేష్ బహుమతి పొందాడు. ఈ సందర్భములో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు కనకయ్య ఉపాధ్యాయులు కమలాకర్,శ్రీధరా చార్యులు,కిషన్ ,దేవేందర్, మోహన్, భాష్కర్ మౌలాలి ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు జోసేఫ్ ఉపాధ్యాయులు నవ్య,లావణ్య భవిత సెంటర్ ఉపాధ్యాయులు సువర్ణ, స్వాతి విధ్యార్థులను అభినందించారు. బహుమతులు పొందడానికి విధ్యార్థులను ప్రోత్సహించిన భవిత సెంటర్ ఉపాధ్యాయులు సువర్ణ,స్వాతి లను ఈ సందర్బంగా ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బహుమతులు సాధించిన విధ్యార్థుల తల్లి దండ్రులు కూడ పాల్గొన్నారు.

# హనుమకొండలో విద్యావ్యాపారం

- కార్పొరేట్ స్కూళ్ల పేరుతో తల్లిదండ్రులపై అధిక ఫీజుల వసూల్
- కార్పొరేట్ స్కూల్ లలో అధిక ఫీజుల నియంత్రణ ప్రభుత్వం అరికట్టాలి
- లక్షల్లో దోపిడీ అధ్వానమైన విద్యాబోధన
- ఫీజులపై నిలదీస్తే విద్యార్థుల తల్లిదండ్రులపై యజమాన్యం దురుసు ప్రవర్తన
- ఎన్ని ఫిర్యాదులు అందిన పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు



**హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** హనుమకొండ నగరంలో రోజురోజుకు విద్యను వ్యాపారంగా మార్చు కుంటూ అధిక డబ్బులు సంపాదించాలని ఆశతో ప్రతి ఏటా కార్పొరేట్ స్కూల్స్ కుప్పలు కుప్పలుగా వెలుస్తున్నాయి కార్పొరేట్ స్కూల్ లలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అంది స్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి స్కూల్లో విద్యార్థులను జాయిన్ చేసుకొని తదుపరి సంవత్సరం నుండి కార్పొరేట్ స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించకుండా కనీసం విద్యా అర్హత కలిగిన టీచర్లను విద్య అభ్యసించడానికి పెట్టకుండా కనీసం అర్హత లేని వారితో స్కూల్స్ నడపడం హనుమకొండ నగరంలో కొనసాగు తున్నది దేశంలో విద్యా రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో, కార్పొరేట్ స్కూల్‌లు విస్తృతంగా పెరుగుతు న్నాయి. "నాణ్యమైన విద్య", "అంతర్జాతీయ ప్రమాణాలు", "100% ఫలితాలు" వంటి ఆకర్షణీయ ప్రకటనలతో తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్న ఈ సంస్థలు, వాస్తవానికి అధిక ఫీజుల పేరుతో నిలువ దోపిడీ చేస్తున్నాయన్న ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి.

### ఫీజుల పేరుతో భారమైన బిల్లులు

తెలంగాణ రాష్ట్ర బోర్డు పాఠ్య ప్రణాళికల పేరుతో నడుస్తున్న అనేక కార్పొరేట్ పాఠశాలలు ప్రతి సంవత్సరం ట్యూషన్ ఫీజులతో పాటు అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, ల్యాబ్ ఫీజు, బస్ ఫీజు, యూనిఫాం మరియు పుస్తకాల ఖర్చుల పేరుతో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నాయి.ప్రాథమిక తరగతులకే సంవత్సరానికి లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్న ఉదాహరణలు ఉన్నాయి. మధ్యతరగతి కుటుంబాలకు ఇది తీవ్రమైన ఆర్థిక భారంగా మారుతోంది.

### పారదర్శకత లోపం

హనుమకొండ నగరంలో చాలా కార్పొరేట్ స్కూల్‌లు ఫీజుల వివరాలను పూర్తిగా వెల్లడించకుండా, అడ్మిషన్ సమయంలోనే తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల ఫీజులు ఆలస్యమైతే విద్యార్థులను తరగతుల్లోకి అనుమతించకపోవడం, హాల్ టికెట్లు ఇవ్వకపోవడం వంటి చర్యలు కూడా నమోదవు తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు నిబంధనలు రూపొందించి నప్పటికీ, అమలులో మాత్రం అనేక లోపాలు ఉన్నాయని తల్లిదండ్రుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. నియంత్రణ కమిటీల ఆమోదం లేకుండానే ఫీజులు పెంచడం, అదనపు వసూళ్లు చేయడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.

### విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన..

మా పిల్లల భవిష్యత్తు కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం. కానీ ఇలా ప్రతి సంవత్సరం ఫీజులు పెంచితే మేమెలా భరించగలం?" అని పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నిలదీస్తే స్కూల్స్ యజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తు నీ ఇష్టమైన చోట జిల్లా అధికారులకు చెప్పుకో అని దౌర్జన్యానికి పాల్పడడం జరుగుతుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు కొందరు రుణాలు తీసుకుని పిల్లలను కార్పొ రేట్ స్కూల్‌లలో చదివిస్తున్న పరిస్థితి ఉంది.

### ఫీజుల దోపిడీని అరికట్టాలంటే పరిష్కారం ఏంటి .?

విద్య వ్యాపారంగా మారకుండా ఉండాలంటే.ఫీజులపై కఠిన నియంత్రణ . పారదర్శక ఫీజు నిర్మాణం తల్లిదండ్రుల ఫిర్యాదులకు ప్రత్యేక హెల్ప్‌లైన్. ఉల్లంఘ నలకు గట్టి చర్యలు అత్యవసరం. విద్య హక్కు – అది వ్యాపారం కాదు. కార్పొరేట్ స్కూల్‌ల అధిక ఫీజుల భారం నుంచి తల్లిదండ్రులను రక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు సామాజిక వర్గాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

# సేవాలాల్ జయంతికి ఏర్పాట్లు పూర్తి

- జిల్లా వ్యాప్తంగా తరలిరానున్న బంజారాలు



**ఖానాపూర్ ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** సంత్ సేవాలాల్ మహారాజ్ 28వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణ పొలిమేరలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గల మైదానంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. శు క్రవారం నిర్వహించనున్న ఉత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం చేసే దిశగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళికలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా బంజారాలను తరలించేందుకు ప్రత్యేక వాహనాలను వెచ్చించినట్లు తెలిపారు. అలాగే 5 వేల నుండి 7 వేల మంది హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. వెయ్యి వాహనాలు నిలిపే విధంగా సౌకర్యవంతమైన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశామన్నారు. సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి తరలివస్తున్న బంజారాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా గురువారం డిటిడిఓ జాదవ్ అంబాజీ నాయక్, డి ఈ తుకారాం ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్కడ ఎలాంటి లోపాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. కమిటీ సభ్యులు గ్యాలరీలుగా విభజించి ఎక్కడికక్కడ పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తున్నారు. అలాగే తరలిరానున్న బంజారాలు ఎక్కడ ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు సమకూర్చామని ఉత్సవ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మొదటగా ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి చౌరస్తా నుండి ర్యాలీ ఆరంభమై సభా స్థలి వరకు చేరుకుంటుందని తెలిపారు. 12 గంటల నుండి సంత్ సేవాలాల్ 287వ జయంతి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమవుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు వివరించారు. ఉత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు. ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న వారిలో భూక్య గోవింద్ నాయక్, జాదవ్ వెంకటరావు, జరుపుల రాజేశ్వర్ నాయక్, భూక్య రమేష్, ప్రేమ్ సింగ్, అపావత్ రాజేందర్, బాణావత్ గోవింద్, భూక్య కిషన్ నాయక్ ఉన్నారు.

# చేతికందే దగ్గరగా విద్యుత్తీగలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 19 ( జనం సాక్షి ):** కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలతో రైతులకు ప్రమాదం పొంచి ఉంది. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు చేతికందేంత ఎత్తులో ఉండి ప్రమాదకరంగా మారాయి. పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తమ సమస్యను పరిష్కరించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గురిజాల పీడర్ కు వెళ్లే విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ లెంకాలపల్లి మొండయ్య, నమిండ్ల కొమ్మాలులకు చెందిన మొక్కజొన్న పంట చేనులకు ఆనుకుంటున్నాయన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**దస్తూరాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని దేవునిగూడెం లో ఇందిరమ్మ ఇండ్ల పనితీరును గురువారం హౌసింగ్ ఏఈ శివ పరిశీలించండి జరిగిందని సర్పంచ్ ఎండపల్లి గంగన్న తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న నేపథ్యంలో ఏఈ వచ్చి ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలన చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఉన్న ఇండ్లలో ఇల్లు పైకప్పు (స్లాబ్) వరకు వచ్చాయని చూసి బిల్లులు వచ్చేలా చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ ప్లేయర్ల జోరు



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 19( జనం సాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మూడవ రోజైన గురువారం రోజున కూడా జోరును కోనసాగిస్తున్నారు. ఈ క్రీడల్లో ఇప్పటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన క్రీడాకారులు మొత్తం 42 పతకాలను సాధించగా ఇందులో 9 స్వర్ణ పతకాలు, రంజిత పతకాలు 15, కాంస్య పతకాలు 18 వున్నాయి. ఇప్పటి వరకు సాధించిన పతకాల్లో ప్రధానంగా అర్చరీ క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేస్తూ ఈరోజు ఇండియన్ ఒలంపిక్ విభాగంలో ఎస్.ఐ అనిల్ కుమార్ స్వర్ణం గెలుచుకోగా, మరో క్రీడాకారుడు చలపతి కాంస్య పతకాన్ని సాధించాడు. ఇదే ఆర్చరీ క్రీడాంశంలో టీం విభాగం వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ఎస్.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ మహేందర్ కానిస్టేబుళ్ళు రాహుల్, చలపతి బృందం స్వర్ణ పతకాన్ని సాధించారు. మరో క్రీడాంశంలో హ్యామర్ త్రో లో కానిస్టేబుల్ సురేందర్ సవర్ణ పతకం గెలుచుకోగా, వెయిట్ లిప్పింగ్‌లో మహిళా కానిస్టేబుల్ భువనేశ్వరి రజిత పతకాన్ని సొంతం చేసుకుంది. పవర్ లిప్టింగ్ క్రీడలో కానిస్టేబుల్ కళ్యాణి రజితం, హెడ్ కానిస్టేబుల్ సుజాత, లత, కానిస్టేబుల్ సర్వేశ్ కాంస్య పతకాలను సాధించారు. ఆలాగే మరి కొన్ని క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో ఫైనల్స్ చేరుకోవడంతో పతకాలను ఖాయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీం మేనేజర్ నాగయ్య క్రీడాకారులకు అభినందనలు తెలియజేసారు.

# ఆత్మకూరులో సోలార్ పానెల్స్ పరిశీలన



**ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లాలో ఆత్మకూర్ గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లతో కలిసి హనుమకొండ డీసీసీ అధ్యక్షులు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని లబ్ధి దారుల ఇంటి మీద ఏర్పాటు చేసిన సోలార్ పానెల్స్ ను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్వతగిరి మహేశ్వరిరాజు పాల్గొన్నారు. అనంతరం ఆత్మకూరు గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసిన కుటుంబాన్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని నమూనా సౌర గ్రామం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి నెట్–జీరో దిశగా మార్చడానికి రూపొందించిన ఒక వినూత్న కార్యక్రమం. తెలంగాణ ప్రభుత్వం గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి దీని పరిధిని నిధులను మంజూరు చేసింది. గ్రామాలను సౌరశక్తి ద్వారా స్వయం సమృద్ధి గల శక్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని నమూనా సౌర గ్రామం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధి నెట్–జీరో దిశగా మార్చడానికి రూపొందించిన ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో బాగంగా హన్మకొండ జిల్లాలోని ఆత్మకూర్ గ్రామం నమూనా సౌర గ్రామంగా ఎంపికైంది. ఈ ప్రాజెక్టును టీజీరెడ్కో (తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ) ద్వారా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ విలేజ్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భాగంగా ఆత్మకూర్ ఎంపికైందని అన్నారు. ఈ గ్రామంలో 1,825 నివాస విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. మొదటి విడతలో 1171 గృహజ్యోతి సర్వీసులకు ఒక్కో ఇంటిపై 2 కిలోవాట్ల సోలార్ యూనిట్ ల ఏర్పాటు 468 వ్యవసాయ పంప్‌సెట్‌లకు 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్లను అమరుస్తారని తెలిపారు. దీనికి అయ్యే సుమారు ?48.35 కోట్ల వ్యయాన్ని (ఎంఎన్ఆర్ఇ సబ్సిడీ పోను) రాష్ట్ర ప్రభుత్వమే భరించి, ఉచితంగా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ గ్రామంలోని గృహాలు,ప్రభుత్వ భవనాలు వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఛార్జీల భారం తగ్గడమే కాకుండా, మిగులు విద్యుత్తును అమ్మి ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంపిక చేసిన ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల కే డబ్ల్యూ సామర్థ్యం గల సోలార్ యూనిట్‌ను అందించి గృహ అవసరాలకు మించి ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను నెట్ మీటర్ల ద్వారా తిరిగి గ్రిడ్‌కు పంపుతారు, దీని ద్వారా నివాస వినియోగదారులు అదనపు ఆదాయాన్ని పొందుతారని తెలిపారు. గ్రామంలోని 468 వ్యవసాయ పంపు సెట్లకు కూడా సౌర విద్యుత్ సౌకర్యం కల్పిస్తారని, ప్రతి పంపు సెట్‌కు 7.5 కిలోవాట్ల కే డబ్ల్యూ సోలార్ యూనిట్‌ను అమర్చుతారు. వ్యవసాయ అవసరాలకు మించి ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను నెట్ మీటర్ల ద్వారా గ్రిడ్‌కు పంపడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. నివాస గృహాలకు వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ యూనిట్లను పూర్తిగా ఉచితంగా అందిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
20 ఫిబ్రవరి 2026

# రైతులు నాణ్యమైన దిగుబడి కోసం సేంద్రీయ ఎరువులనే వాడాలి

- రసాయన ఎరువులు తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి
- నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి బత్తాయి సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు మార్కెటింగ్ విధివిధానాలు అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థలపై ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ఒకప్పుడు మంచి పేరు పొందిందని అయితే కాలానుగుణంగా వివిధ కారణాలవల్ల జిల్లాలో బత్తాయి సాగు 41 వేలకు పడిపోయిందన్నారు. ఇందుకు గల కారణాలను తెలుసుకోవడమే కాకుండా బత్తాయి మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. బత్తాయి ద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందుతున్న రైతుల క్షేత్రాలను సందర్శించాల్సిన అవసరం ఉందని బత్తాయిలో మంచి దిగుబడులు పొందే రైతుల సహకారం తీసుకోవాలని సూచించారు. ముందుగా జిల్లాలోని బత్తాయి రైతులందరూ భూసార పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు. కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2011లో లక్ష పైగా ఎకరాలలో బత్తాయి పంటలు సాగయ్యాయని ఇప్పుడది 41,000 ఎకరాలకు పడిపోయిందని మార్కెట్ సమస్యలు, దళారీల బెడద, తదితర కారణాలవల్ల బత్తాయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, మొక్కలకు అందించే ఎరువులు సరిగా వాడకపోవడం పంట అమ్ముకోవడంలో ఇబ్బంది వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. బత్తాయిలో గ్రేడింగ్ పద్ధతి పాటించాలని బత్తాయి రైతులు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడంలో ఉద్యాన శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. భవిష్యత్తులో వినియోగదారులు రైతుల వద్దకే వచ్చి ఉద్యాన పంటలు కొనే విధంగా టీజీ ఆర్గానిక్ పోర్టల్ ను ఏర్పాటు చేయనున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ సేంద్రియ వ్యవసాయానికి మల్లాల్సిన అవసరం ఉందని దీని ద్వారా భవిష్యత్తులోబత్తాయి సాగు పెరుగుతుందన్నారు. ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సిజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్ ఖాన్, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బత్తాయి రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పద్మారెడ్డి వాసుదేవ రెడ్డి తదితరులు మాట్లాడుతూ బత్తాయి అమ్ముకోవడానికి ఉన్న సమస్యలను తొలగించాలని మార్కెట్లో స్వేచ్ఛగా బత్తాయి అమ్ముకునేలా చూడాలని బత్తాయికి ప్రత్యేకంగా సూచనలు సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అధికారులను ఏర్పాటు చేయాలని కోరారు. వారివెంట నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు రాజాగౌడ్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సుభాషిని, ఉద్యాన శాఖ అధికారులు, తహసీల్దార్ నరేందర్, ఎంపిడిఓ స్వర్ణలత, మండల వ్యవసాయ అధికారి జానకిరాములు, ఏపిఓ రామచంద్రనాయక్, పంచాయతీ సెక్రటరీలు సరస్వతి, డాకు నాయక్, ఆర్టికల్చర్, వ్యవసాయ, ఉపాధి హామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును పరిశీలించి పూర్తి చేయాలని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ నరేందర్ ను ఆదేశించారు. మీ సేవా సర్టిఫికెట్లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సర్టిఫికెట్లు ప్రజలకు అందించాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోని కొత్త రేషన్ కార్డు నిమిత్తం పెండ్లిపాకలకు చెందిన పాక వెంకటయ్య కార్యాలయానికి రాగా వివరాలను అడిగి తెలుసుకుని వెంకటయ్య దరఖాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయ అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖలో ప్రజలకు అందించే సేవలలో నిర్లక్ష్యం వహించరాదని కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తు దారుడితో గౌరవంగా మెలగాలన్నారు. అనంతరం తహసీల్దార్ నరేందర్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారివెంట డిటి ప్రశాంత్, ఆర్ఐ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** శాంతి, సహనం, సామరస్యం ఈ మూడు అంశాలు సమాజాన్ని బలంగా ఉంచుతాయని ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో రంజాన్, శివాజీ జయంతి సందర్భంగా మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, యువత, వివిధ రంగాల అసోసియేషన్ ముఖ్యులతో ముఖాముఖి శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల ప్రజలు మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని రంజాన్, ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని పోలీసు సిబ్బంది, అధికారులకు సహకరించాలని కోరారు. రంజాన్ ఉపవాసాలకు ఎలాంటి విఘాతం లేకుండా చూస్తామన్నారు. అన్ని మతాల వారు పరస్పరం సోదరభావంతో సహకరించుకొని పండుగలను నిర్వహించుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు మతాలకు అతీతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలన్నారు. పవిత్ర రంజాన్ శాంతి, సహనం, దయ, కరుణ, ప్రేమ, ఐకమత్యం, మానవత్వాన్ని బోధిస్తుందని తెలిపారు. కఠోర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. మండలంలోని అన్ని ప్రార్థనా మందిరాల వద్ద మౌలిక వసతులు కల్పించి నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంజాన్ ఉపవాసాల సందర్భంగా వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా సమయానికి నీరు వచ్చేలా చూడాలన్నారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు లేదా స్థానిక అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, ఆయా పార్టీల ముఖ్య నాయకులు వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎమ్ కిసాన్ ఫార్మసీ రిజిస్ట్రీ 100% శాతం పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.పిఎం కిషన్, ఫార్మసీ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చెయ్యాలని డివిజన్ వారిగా ఏడిఏ లు క్లస్టర్ వారిగా ఏఓ, ఏఈఓ లను తరుచు ఒక ప్రణాళిక ప్రకారం మానిటర్ చేస్తూ పూర్తి చేయించాలని ఆదేశించారు.రైతు బీమా కి రైతు మరణించిన తరవాత 3 రోజుల్లో డెత్ రికార్డు, 7 రోజుల్లో క్లైమ్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఆలస్యం చేయవద్దని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.రైతునేస్తాం కార్యక్రమానికి రైతువేదికల నుండి ఏఈఓ లు లాగ్ ఇన్ లో హాజరు కావాలని తెలిపారు.ఈ సంవత్సరం 6000 ఎకరాల లక్ష్యానికి గాను 3259 ఎకరాలు గుర్తించడం, 1366 ఎకరాలు డ్రిప్ డిడి పెండింగ్ 1893 ఎకరాలు ప్లాంటింగ్ పెట్టినట్లు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు ఖరీఫ్ సాగులో అనుకున్నంత వేగంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు కేటాయించిన లక్ష్యాన్ని అనుగుణంగా రైతులను గుర్తించి వారితో డిడి కట్టించడం, ఫిట్టింగ్, ప్లాంటింగ్ వెంట వెంటనే చేయించాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ వారిగా పెద్ద, చిన్న, సన్నకారు రైతులతో సమావేశం నిర్వహించి ఆయిల్ ఫామ్ వైపు మళ్లించాలని, వారికి ఉన్న అపోహలు తొలగిస్తూ ఆయిల్ ఫామ్ సాగు అత్యంత లాభదాయకం అని వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మరియు పలువురు రైతుల ఆయిల్ ఫామ్ పంటలను క్షేత్రస్థాయిలో చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగులో మొదటి 3, 4 సంవత్సరాల పాటు ఆదాయం కోసం వివిధ అంతర పంటలు వేసుకోవచ్చునని ఎలాంటి చీడ పీడా ఆయిల్ ఫామ్ సాగులో వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ ఫైడ్ అధికారులందరూ సమన్వయంతో అనుకున్నంత లక్ష్యాన్ని చేరుకోవాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి స్వరూప రాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, తదితరులు ఉన్నారు.

# ఏసీఎఫ్ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న యాక్టివ్ కేస్ ఫైండింగ్స్ (గాజఖీ) కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇటీవల డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నోడల్ అధికారి డీటీసీఓ డాక్టర్ వంశీకృష్ణ హాజరై గ్రామ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. క్యాంప్‌లో భాగంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా క్షయ, జ్వరాలు, రక్తపోటు, షుగర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడమే ఈ ఏసీఎఫ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించిన వైద్య బృందానికి మరియు సహకరించిన గ్రామ పంచాయతీ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి నెల లేదా రెండు నెలలకొకసారి ఇటువంటి హెల్త్ క్యాంపులు నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామ స్థాయిలో ముందస్తు పరీక్షలు పెంచితే అనేక రోగాలను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రభుత్వ వైద్య బృందం, ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు జి మధుసూదన్



**భువనగిరి, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** జిల్లాలోని విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కి వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం చేశారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి పరిధి పెరిగినందున జిహెచ్ఎంసి పరిధి నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు 24 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని, అదేవిధంగా భువనగిరి మున్సిపల్ పరిధి నుండి 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి కార్యాలయాలలో పనిచేస్తున్నా వారికి 13 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని, కేజీబీవీ పాఠశాలలకు సరఫరా చేసే బియ్యాన్ని స్కూల్ పాయింట్ వరకు సరఫరా చేయాలని, ఫారిన్ సర్వీసులో ఉండి వారి పీరియడ్ పూర్తయిన వారిని వెంటనే రిలీవ్ చేయాలని, వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో చేసినటువంటి అక్రమ సర్దుబాటులను వెనక్కి తీసుకోవాలని, అపరిష్కృతంగా ఉన్నటువంటి జిల్లాలోని విద్యారంగా ఉపాధ్యాయ సమస్యను పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది, అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారికి, జిల్లా ట్రెజరీ అధికారికి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ కి వివిధ సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీఇ జెఏసి జిల్లా చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కో చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు జి మధుసూదన్, వీరారెడ్డి, ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, మైలారం సత్తయ్య, కె రమేష్, కే రవీందర్, ఎం వెంకటరెడ్డి, ఐ వెంకటేశ్వర్లు, బోయ రాము, బి కిష్టయ్య, సిహెచ్ లక్ష్మి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సకారం అందించాలి



**తాండూరు పీబ్రవరి 19 (జనంసాక్షి) :** పట్టణ అభివృద్ధికి సహకారం అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి కోరారు.గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్‌లతో కలిసి ఆమె జిల్లా కలెక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌తో భేటి అయ్యారు. తాండూరు పట్టణ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో తాండూరు పట్టణ అభివృద్ధికి సహాకారం అందించాలని చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు చైర్ పర్సన్ నీరజా బాల్‌రెడ్డి తెలిపారు. అనంతరం వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ కుమార్‌ను కలిసి సన్మానించారు.

## పాలనలో చింతల మార్క్

- పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి
- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి
- హాలియా 7, 8వ వార్డుల్లో సమస్యల పరిష్కారానికి శ్రీకారం



**హాలియా, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** హాలియా పట్టణంలోని 7వ, 8వ వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. రెండు వార్డుల మధ్యగా ఉన్న పంట కాలువ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని వెంటనే తొలగించాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆదేశించారు. 8వ వార్డు ప్రజాప్రతినిధి గౌరవ సలహాదారుడు మజహర్ మొహియుద్దీన్‌తో కలిసి పరిస్థితిని పరిశీలించిన ఆయన పరిశుభ్రత పనులు ఆలస్యం లేకుండా చేపట్టాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఆదేశాల మేరకు సిబ్బంది వెంటనే శుభ్రపరిచే పనులు ప్రారంభించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన పేర్కొన్నారు.

# వ్యవసాయంలో యాంత్రీకరణతో రైతులకు అధిక లాభాలు


- రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- శాసనసభ్యులు మందుల సామేలు

**తుంగతుర్తి ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** రైతులు వ్యవసాయంలో యంత్రాలను ఉపయోగించడం ద్వారా కూలి ఖర్చులు తగ్గించుకొని అధిక పంట దిగుబడులు తద్వారా అధిక ఆదాయం పొందవచ్చునని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీపై యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి అర్హులైన 124 మంది రైతుల లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా వ్యవసాయ యాత్రికరణ పథకం ద్వారా యంత్రాల పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఈ సబ్సిడీ యాత్రికరణ యంత్రాలలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ప్రభుత్వ తరఫున వ్యవసాయ యాత్రీకరణ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ ద్వారా యంత్ర పరికరాలు ఇస్తున్నట్లు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. దేశానికి వెన్నుముక రైతు అని, వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించి యంత్రాలు ఉపయోగించే రైతులు వ్యవసాయం చేయడం ద్వారా ఖర్చులను ఆదా చేసుకోవచ్చని అన్నారు,.ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతీ కి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించడం జరిగిందన్నారు.అదేవిధంగా రైతులకు వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ అందజేస్తూ రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లను అందజేయడంతో రైతులు మంచి పంటలను పండించి రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా వ్యవసాయ రంగంలో రైతులు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఎంపీడీవో శేషు కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కంఠమయ్య,తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మద్దిరాల,నాగారం, నూతనకల్, అర్వపల్లి మండలాల వ్యవసాయ శాఖ అధికారులు అనిషా, కృష్ణ కాంత్, గణేష్, ఆయా మండలాల సహాయ విస్తరణ అధికారులు, తూర్పు గూడెం, సంగెం సర్పంచులు దాసరి రేణుక శ్రీనివాస్, కలకొట్ల మల్లేష్, 6 మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విపణి

## బెంగళూరు, ముంబయికి ఓపెన్‌ఏఐ..
# టాటా గ్రూప్‌తో జట్టు




కృత్రిమమేధ శరవేగంగా విస్తరిస్తోన్న తరుణంలో.. ఏఐ సంస్థలు తమ మార్కెట్‌ను విస్తరించుకునే పనిలో పడ్డాయి. ఈ ఏడాది చివరికి ఓపెన్‌ఏఐ సంస్థ బెంగళూరు, ముంబయిల్లో తన కార్యాలయాలు ప్రారంభించనుంది. ఇప్పటికే దిల్లీలో ఈ సంస్థ.. ఓపెన్‌ఏఐ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఆఫీస్ తెరిచింది.ప్రస్తుతం భారత్ ఏఐ ఇంపాక్ట్ సమిట్‌కు ఆతిథ్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ (రాజీవ ంశ్రీబిఏజీని) మాట్లాడుతూ.. "ఏఐను అందిపుచ్చుకోవడంలో భారత్ ముందువరుసలో ఉంది. భారత్‌తో, భారత్ కోసం, భారత్‌లో ఏఐని విస్తృతం చేసేందుకు, మౌలిక సదుపాయాల కల్పనకు కలిసి పనిచేయనున్నాం" అని వెల్లడించారు. ప్రస్తుతం వారానికి 100 మిలియన్ల మందికి పైగా చాట్‌జీపీటీ యూజర్లకు ఓపెన్ ఏఐ సేవలు అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వారానికి ఈ యూజర్ల సంఖ్య 800 మిలియన్లుగా ఉంది.ఓపెన్ ఏఐతో జట్టు కట్టినట్లు ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ంఅూ) ప్రకటించింది. టెక్ పరిశ్రమలో ఉన్న సవాళ్లకు సంయుక్త పరిష్కారాలు అందించేందుకు, ఏఐ మౌలిక సదుపాయాలను నిర్మించేందుకే ఈ భాగస్వామ్యం అని వెల్లడించింది. సామాజిక ప్రభావాలను దృష్టిలోఉంచుకొని భారత యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. కాగా.. అధునాతన ఏఐ ఆవిష్కరణల కోసం ఆంత్రోపిక్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవలే బెంగళూరులో ఆంత్రోపిక్ తన తొలి కార్యాలయాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## గూగుల్ పిక్సెల్ 10ఏ వచ్చేసింది..
### ఈ కార్డుతో కొంటే రూ.3 వేలు డిస్కౌంట్

టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ పిక్సెల్ 10ఏను లాంచ్ చేసింది. భారత్‌తో పాటు గ్లోబల్ మార్కెట్‌లోనూ దీన్ని విడుదల చేసింది. అల్యూమినియం ఫ్రేమ్, ఐపీ 68 రేటింగ్, 5,100 ఎంఏహెచ్ బ్యాటరీతో ఈ ఫోన్‌ను లాంచ్ చేశారు. ప్రీ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. వచ్చే నెల నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఫోన్ ధర, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం.గూగుల్ పిక్సెల్ 10ఏ ఆండ్రాయిడ్ 16తో పనిచేస్తుంది. ఏడేళ్ల పాటు ఓఎస్, సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ హామీ ఇస్తోంది. 6.3 అంగుళాల పీఓఎల్‌ఈడీ డిస్‌ప్లే ఇచ్చారు. 120ఊళి రిఫ్రెష్ రేటు, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్ ఉంది. 3000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. ఇందులో టెన్సర్ జీ4 చిప్‌సెట్ అమర్చారు. సెక్యూరిటీ కోసం టైటాన్ ఎం2 చిప్ కూడా ఉంది. 48 ఎంపీ ప్రధాన కెమెరా, 13 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఉన్నాయి. ముందువైపు 13 ఎంపీ కెమెరా ఇచ్చారు. 5,100 ఎంఏహెచ్ బ్యాటరీ 30చి ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.

# మార్కెట్‌కు యుద్ధ భయాలు

### రూ.8 లక్షల కోట్లు ఆవిరి!


ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్‌ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు కుదేలయ్యాయి. ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడి చేస్తుందన్న భయాలు, ఫెడ్ వడ్డీ రేట్లపై గందరగోళం కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్ల సంపద దాదాపు రూ.8 లక్షల కోట్లు ఒక్కరోజులోనే ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.464 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఓ దశలో 1400 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 83,969.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,734.25) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ.. క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 82,264.20 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1236.11 పాయింట్ల నష్టంతో 82,498.14 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 365 పాయింట్ల నష్టంతో 25,454 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్కటంటే ఒక్కటీ లాభపడలేదు. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

**ప్రధాన కారణాలు ఇవే..**

ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడికి పాల్పడొచ్చనే భయాలు మన మార్కెట్ సూచీల పతనాన్ని శాసించాయి. ఓ వైపు పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలాన్ని మోహరిస్తుండగా.. ఇరాన్ తన అణుస్థావరాలను రక్షించుకొనే పనిలో పడింది. దీనికితోడు ఉక్రెయిన్- రష్యా మధ్య అమెరికా మధ్యవర్తిత్వంలో జరుగుతున్న శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడమూ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.అమెరికా ఫెడ్‌కు సంబంధించిన మినిట్స్ తాజాగా బయటికొచ్చాయి. వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో ఫెడ్ అధికారుల విషయంలో భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. తదుపరి ద్రవ్యోల్బణ గణాంకాలు వచ్చేంత వరకు వేచి చూడాలని కొందరు అభిప్రాయపడుతుండగా.. మరికొందరు మాత్రం ద్రవ్యోల్బణం తిరోగమనం పట్టేంత వరకు వడ్డీ రేట్లు తగ్గించకూడదన్న అభిప్రాయంతో ఉన్నారు. దీర్ఘకాలం పాటు అమెరికా వడ్డీ రేట్లు తగ్గించకపోతే భారత్ వంటి వర్ధమాన మార్కెట్‌లకు నిధుల ప్రవాహం తగ్గుముఖం పడుతుంది. పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకొన్న వేళ అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్ల మార్కును దాటింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూలాంశం. పైగా సెన్సెక్స్, నిఫ్టీ ఇటీవల వరుస లాభాల వేళ మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, మార్కెట్ సూచీలను ముందుకు నడిపించే పాజిటివ్ అంశాలేవీ లేకపోవడంతో మార్కెట్ సూచీలు భారీగా నష్టపోయాయి.




## కెమెరా ప్రియుల కోసం వివో వీ70, వీ70 ఎలైట్



ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో కెమెరా ప్రియుల కోసం దేశీయ మార్కెట్‌లోకి రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను లాంచ్ చేసింది. తన వీ సిరీస్‌లో వీ70, వీ70 ఎలైట్ పేరిట రెండు స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. ఇందులో వీ70 ఎలైట్ హైఎండ్ కాన్ఫిగరేషన్‌తో కూడిన ఫోన్. ఈ రెండు ఫోన్లూ జీస్ పార్ట్‌నర్‌షిప్‌తో వస్తుండడం విశేషం. 6,500 ఎంఏహెచ్ బిగ్‌బ్యాటరీతో, స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్‌తో వస్తున్న ఈ ఫోన్ల వివరాలు ఇప్పుడు చూద్దాం.వివో వీ70, వీ70 ఎలైట్ రెండూ ఆండ్రాయిడ్ 16తో కూడిన ఆరిజన్‌ఓఎస్ 6తో పనిచేస్తాయి. వీటికి నాలుగేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది. రెండు ఫోన్లలోనూ 6.59 అంగుళాల వీఎం9 అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120ఊళి రిఫ్రెష్ రేటుకు, 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తాయి. ఐపీ68, ఐపీ69 రేటింగ్‌తో వస్తున్నాయి. వివో వీ70లో స్నాప్‌డ్రాగన్ 7 జన్ 4 ప్రాసెసర్ అమర్చగా.. వీ70 ఎలైట్‌లో స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జన్ 3 చిప్‌సెట్‌ను అమర్చారు. రెండు ఫోన్లలోనూ జీస్ పార్ట్‌నర్‌షిప్‌తో కూడిన ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ టెలి ఫొటోలెన్స్, 8 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. రెండు ఫోన్లలోనూ 50 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. 6,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 90చి ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో తీసుకొచ్చారు. ఈ ఫోన్ల బరువు 194 గ్రాములు.ఇక ధర విషయానికొస్తే.. వివో వీ70 రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.45,999గా కంపెనీ నిర్ణయించింది.ఈ ఫోన్ల బరువు 194 గ్రాములు.ఇక ధర విషయానికొస్తే.. వివో వీ70 రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.45,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ రూ.49,999కు లభిస్తుంది. వీ70 ఎలైట్ మొత్తం మూడు వేరియంట్లలో లభ్యమవుతుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధరను రూ.51,999గా కంపెనీ పేర్కొంది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.56,999, 12జీబీ+ 512 జీబీ వేరియంట్ ధర రూ.61,999గా నిర్ణయించింది. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యెస్ బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకు కంపెనీ డిస్కౌంట్ అందిస్తోంది. ఫ్లిప్‌కార్ట్, వివో ఆన్‌లైన్ స్టోర్లలో లభ్యం కానున్నాయి.

### స్టూడెంట్స్‌కు అడోబ్ గుడ్‌న్యూస్..
# ఈ యాప్స్ ఫ్రీ

ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అడోబ్ గుడ్‌న్యూస్ చెప్పింది. తన ంఎ-ఆధారిత క్రియేటివ్, ప్రొడక్టివిటీ టూల్స్‌ను ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో భాగంగా ఈ ప్రకటన చేసింది. ఈ ఆఫర్‌లో భాగంగా అడోబ్ ఫోటోషాప్, అక్రోబాట్, అడోబ్ ఫైర్‌ఫ్లై టూల్స్‌ను భారత్‌లోని గుర్తింపు పొందిన విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉచితంగా పొందొచ్చు. సాఫ్ట్‌వేర్ యాక్సెస్‌తో పాటు, ఈ టూల్స్ ఉపయోగించడంపై శిక్షణ, కరిక్యులమ్, సర్టిఫికేషన్ కూడా అడోబ్ అందించనుంది. కంటెంట్ క్రియేటర్ ల్యాబ్ సదుపాయం ఉన్న 15వేల స్కూళ్లు, 500 కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు ఈ సౌలభ్యం లభిస్తుంది. దీంతో పాటు నాస్కామ్‌తో కలిసి ంఎ-ఫస్ట్ లెర్నింగ్ కోర్సులు, సర్టిఫికేషన్లను కూడా అడోబ్ అందించనుంది. దీన్ని అడోబ్ వ్యూహాత్మక పెట్టుబడిగా అభివర్ణించింది. భారతదేశంలోని లక్షలాది మంది విద్యార్థులకు సృజనాత్మకతను పెంచేందుకు అడోబ్ తనవంతు కృషి చేస్తోందన్నారు

Adobe

**గుడ్ల ధరలు**

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.15 | ₹ 5.17 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| ₹ 1,42,000 (22 క్యారెట్లు) | ₹ 1,54,200 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 2,60,000

# అనుమతి లేకుండా భారత్ వీడను

## సుప్రీం కోర్టుకు తెలిపిన అనిల్ అంబానీ



ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లనని రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ గురువారం సుప్రీం కోర్టుకు తెలిపారు. అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ ప్రమేయం ఉన్న రూ.40 వేల కోట్ల బ్యాంకింగ్, కార్పొరేట్ మోసం కేసుల్లో ఏజెన్సీల దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనిల్ అంబానీ విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని, ఈ కేసుల్లో సత్వర, నిష్పాక్షిక దర్యాప్తు చేపట్టాలని కోరుతూ మాజీ అధికారి ఈఏఎస్ శర్మ దాఖలు చేసిన పిల్‌కు ప్రతిస్పందనగా ఆయన ఈమేరకు అఫిడవిట్ దాఖలు చేశారు."ఈ కేసుల్లో దర్యాప్తు మొదలు.. గతేడాది జులై నుంచి నేను దేశం విడిచి వెళ్లలేదు. ప్రస్తుతానికి విదేశాలకు వెళ్లే ఉద్దేశం, ప్రణాళికలేవీ లేవు. ఒకవేళ విదేశీ ప్రయాణం చేయాల్సి వస్తే.. కోర్టు నుంచి ముందస్తు అనుమతి తీసుకుంటాను. సంబంధిత కేసుల్లో దర్యాప్తు సంస్థలకు అత్యంత నిజాయతీతో పూర్తిగా సహకరిస్తున్నాను. మున్ముందు కూడా కొనసాగిస్తాను" అని అనిల్ అంబానీ తెలిపారు. చట్ట ప్రక్రియ నుంచి తప్పించుకునే ఉద్దేశం తనకు లేదని, తాను అలాంటి వ్యక్తిని కాదని పేర్కొన్నారు.మనీలాండరింగ్ కేసులో ఈ నెల 26న విచారణకు హాజరు కావాలని ఈడీ సమన్లు జారీ చేసిందని, హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నానని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన ప్రవర్తన పారదర్శకంగా, కేసుల దర్యాప్తునకు సహకరించే విధంగా ఉందని చెప్పేందుకే ఈ అఫిడవిట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ కేసుల దర్యాప్తులో జాప్యంపై ఈ నెల 4న సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దర్యాప్తును ముమ్మరం చేయాలని సీబీఐ ఈడీలను ఆదేశించింది.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.




## ఏఐ ఇంపాక్ట్ సదస్సు..
# చేతులు కలపని సీఈఓలు

దేశ రాజధాని దిల్లీలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు'లో ప్రధాని నరేంద్రమోదీతో పాటు ప్రపంచస్థాయి టెక్ లీడర్లంతా ఒకే వేదికపై కనిపించారు. వారంతా గ్రూప్ ఫొటో కోసం పోజిచ్చిన సమయంలో ఇబ్బందికర పరిస్థితి కనిపించింది. పక్కపక్కనే నిల్చొన్న ఇద్దరు సీఈఓలు చేతులు కలిపేందుకు ఇష్టపడలేదు. వారే ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్, ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ ఈ పరిణామంతో వారిద్దరి మధ్య ఉన్న కోల్డ్‌వార్ మరోసారి బయటపడింది.ఇద్దరి మధ్య సైద్ధాంతికపరమైన విభేదాలున్నాయి. 2021లో ఆంత్రోపిక్ ప్రారంభించిన సమయంలో దీనికి బీజం పడింది. దీని వ్యవస్థాపకులు డారియో, డానియెల్లా అమోడెయ్. వారిద్దరూ తోబుట్టువులు. ఈ ఇద్దరూ ఓపెన్‌ఏఐలో వైస్ ప్రెసిడెంట్స్ హోదాలో పనిచేశారు. అప్పుడు తమ బాస్‌గా ఉన్న ఆల్ట్‌మన్ విధానాలను విమర్శిస్తూ ఆ సంస్థను వీడారు. భద్రత కంటే వ్యాపారానికే ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ఈ అభిప్రాయ భేదాలే ఇంపాక్ట్ సదస్సు వేదిక పైనా కనిపించాయి.

## ఎప్‌స్టీన్ ఫైల్స్ వివాదం.. బ్రిటన్ రాజు ఛార్లెస్ సోదరుడి అరెస్ట్

ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. వాటిల్లో పలువురు ప్రముఖుల పేర్లు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఫైళ్లలో బ్రిటన్ రాజు సోదరుడు ఆండ్రూ మౌంట్‌బాటెన్ విండ్సర్ పేరు కూడా ఉండటంతో అక్కడ రాజకీయంగా దుమారం రేగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను అరెస్టు చేసినట్లు గురువారం యూకే పోలీసులు వెల్లడించారు. పదవీ దుర్వినియోగం ఆరోపణల కింద ఒక వ్యక్తిని కస్టడీలోకి తీసుకున్నామని పేర్కొన్నా రు. మాజీ యువరాజు పేరు చెప్పకుండా ఈ అరెస్టు గురించి ప్రకటించారు. ఆండ్రూ.. బ్రిటన్‌రాజు ఛార్లెస్‌కు స్వయాన సోదరుడు.



ఎప్‌స్టీన్ ఫైళ్లలో పేరు వెలువడినప్పటినుంచి ఆండ్రూ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. అంతేగాకుండా అమెరికాకు చెందిన ఓ బాధితురాలు ఆయనపై లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 17 ఏళ్ల వయసులో తనపై మూడుసార్లు లైంగికదాడికి పాల్పడ్డాడని ఆరోపించింది. ఆ పరిణామాల నేపథ్యంలో కొన్ని నెలల క్రితం తన రాయల్ టైటిల్ 'డ్యూక్ ఆఫ్ యార్క్'ను ఆండ్రూ వదులుకోవాల్సి వచ్చింది. అన్ని రాజ బిరుదులు, గౌరవాలు, అధికారాలను రాజు చార్లెస్ తొలగించారని బకింగ్‌హామ్ ప్యాలెస్ పేర్కొన్న సంగతి తెలిసిందే. దాంతోపాటు ఆయన్ను బలవంతంగా ఇంటి నుంచి పంపించేశారు. ఈ కేసులో కఠినచర్యలు అనివార్యమని రాజు భావిస్తున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా రాజు చార్లెస్, రాణి కెమిల్లా.. బాధితుల వైపే ఉంటారని రాజభవన వర్గాలు స్పష్టం చేశాయి.

## ఎముకలు విరగకపోతే నేరం కాదు..
# అక్కడ గృహహింస లీగల్..!



కాబుల్: అఫ్గానిస్థాన్‌లో మహిళలపై అణచివేతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాలిబన్లు మహిళల హక్కులను కాలరాస్తూ.. ఎప్పటికప్పుడు అమానవీయ నిబంధనలను తీసుకువస్తున్నారు. తాజాగా మహిళలు, పిల్లలపై తీవ్ర వివక్ష చూపిస్తూ అరాచక చట్టాన్ని తెచ్చారు. ఎముకలు విరగకపోతే నేరం కాదంటూ గృహహింస చట్టాన్ని చట్టబద్ధం చేశారు. రక్తస్రావం కానంతవరకు ఇంట్లో మగవారు వారిని శారీరకంగా శిక్షించినా అది శిక్షార్హం కాదు. ఈ మేరకు కొత్త నిబంధనలపై అఫ్గాన్ సుప్రీంలీడర్ హిబతుల్లా అఖుంద్జాదా సంతకాలు చేశారు. ఒకవేళ భర్త క్రూరంగా ప్రవర్తించడం వల్ల ఎముకలు విరిగినట్లు బయటకు కనిపిస్తే, గాయాలు అయితే.. కేవలం 15 రోజులు మాత్రమే జైలుశిక్ష విధిస్తారు. అదికూడా తాను గృహహింసకు గురయ్యాయని మహిళ కోర్టులో నిరూపించగలిగితేనే. బాధిత మహిళ అలా కోర్టుకు వెళ్లినప్పుడు వెంట ఆమె బాధ్యత చూసుకొనే పురుషుడు ఉండాలి. అలాగే న్యాయమూర్తికి ఆమె తన గాయాలను చూపించినప్పుడు కూడా పూర్తిగా కవర్ చేసుకొనే ఉండాలట. వివాహిత తన భర్త అనుమతి లేకుండా బంధువుల వద్దకువెళ్తే.. మూడు నెలల జైలు శిక్ష పడనుంది. ఈ కొత్త శిక్షాస్మృతి లో ఆర్టికల్ 9 ప్రకారం.. అఫ్గాన్ సమాజాన్ని నాలుగు విభాగాలుగా వర్గీకరించారు. మత పెద్దలు (ఉల్మా), ఉన్నతవర్గం(అష్రాఫ్), మధ్యతరగతి, దిగువ తరగతిగా విభజించారు. దీనికింద నేర తీవ్రతను బట్టి కాకుండా ఈ వర్గాలను బట్టి శిక్షలు ఉండనున్నాయి. 2009లో అధికారంలో ఉన్న అఫ్గాన్ ప్రభుత్వం మహిళలపై హింసకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాన్ని ఈ కొత్త పీనల్ కోడ్ రద్దు చేసింది. 2021లో పౌర ప్రభుత్వాన్ని కూల్చివేసి తాలిబన్లు అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి మహిళల హక్కులను హరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాలికల చదువుపై పరిమితులు విధించడంతో పాటు సినిమాలు చూడవద్దని.. ఒంటరిగా బయట తిరగవద్దనే ఆంక్షలు అమలుచేస్తున్నారు. ఇక, తాజా పరిణామాలపై హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. కొత్త కోడ్ అమలుకాకుండా నిలిపివేసేలా చూడాలని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకోవాలని కోరాయి.

## ఉచిత పథకాలతో దేశ ఆర్థికాభివృద్ధి
# కుంటుపడుతుంది

సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది.అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

## 'ఘోస్ట్ ఉద్యోగి'కి..
# వేతన రూపంలో రూ.10 కోట్లు!



అమెరికాలో ఓ భారత సంతతి వ్యక్తి చేసిన మోసం వెలుగు చూసింది. తప్పుడు పత్రాలతో తన స్నేహితుడిని నియమించుకొని సంస్థకు 1.2 మిలియన్ డాలర్ల (సుమారు రూ.10 కోట్లు) మేర నష్టం కలిగించినట్లు తేలింది. పని చేయకున్నా వేతనంతోపాటు ఇతర సదుపాయాలు పొందడం గమనార్హం. 'ఘోస్ట్ ఉద్యోగి' వ్యవహారంపై దర్యాప్తు జరిపిన న్యాయస్థానం.. అతడు అధికార దుర్వినియోగంతో సంస్థను మోసం చేసినట్లు నిర్ధరించింది.భారత సంతతికి చెందిన కరణ్ గుప్తా.. మిన్నెసోటా రాష్ట్రంలో ఉన్న యునైటెడ్‌హెల్త్ గ్రూప్‌లో పనిచేసేవాడు. దానికి అనుబంధ సంస్థ 'ఆప్టమ్'లో డేటా అనలటిక్స్ విభాగానికి సీనియర్ డైరెక్టర్‌గా చేశాడు. అతడి వార్షిక వేతనం 2.60లక్షల డాలర్ల కంటే ఎక్కువే. ఈ క్రమంలో కొన్నేళ్లక్రితం తన చిరకాల మిత్రుడిని ఆ సంస్థలో చేర్చుకోవాలని భావించాడు. అతడికి అర్హత లేకున్నా తప్పుడు దస్త్రాలు (రెజ్యూమె సహా ఇతర) సృష్టించి 2015లో ఉద్యోగిగా నియమించుకున్నాడు. తన టీమ్‌లోనే పనిచేసేలా కేటాయించుకున్నాడు.అతడి మిత్రుడు సంస్థలో పనిచేయకున్నా ప్రారంభంలో లక్ష డాలర్లకుపైగా వార్షిక వేతనం అందుకున్నాడు. ప్రతి ఏటా జీతం పెంపుతో పాటు బోనస్‌లను కూడా పొందాడు. ఉద్యోగిగా వేతనం పొందుతున్నప్పటికీ ఆ సంస్థలో ఒక్క సహోద్యోగినీ కలవలేదు. ఆయనకు సంబంధించి ఒక్క మెయిల్ లేదు. అసలు అతనికి కేటాయించిన కంప్యూటర్‌లో లాగిన్ కూడా కాలేదు. అయితే, అతడి స్నేహితుడికి వచ్చే జీతంలో సగానికిపైగా గుప్తా ఖాతాలోకి చేరేవి. న్యూజెర్సీలో ఉండే ఆ స్నేహితుడు నగదు విత్‌డ్రా చేసి గుప్తా అకౌంట్‌లో వేసేవాడు. అయితే, 2019 నవంబర్‌లో ఓ మోసం కేసులో గుప్తాను ఆ సంస్థ ఉద్యోగం నుంచి తొలగించింది. అదే సమయంలో ఈ వ్యవహారం బయటపడింది. సంస్థ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన దర్యాప్తు సంస్థలు.. మొత్తంగా దాదాపు 1.2 మిలియన్ డాలర్లు (సుమారు రూ.10 కోట్లు) మోసం చేయడంతోపాటు, మనీలాండరింగ్ కుట్ర ఉన్నట్లు పేర్కొన్నాయి. అధికార దుర్వినియోగానికి పాల్పడిన గుప్తా.. ఘోస్ట్ ఉద్యోగిని నియమించుకొని సంస్థను మోసగించినట్లు న్యాయస్థానం నిర్ధరించింది. ఈ వ్యవహారానికి సంబంధించి న్యాయశాఖ పూర్తి వివరాలు వెల్లడించింది.

## యువత సన్మార్గంలో నడిస్తేనే
# శివాజీ మహారాజ్ ఆశయ సాధన సాధ్యం

- శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- కులమత భేదాలు లేకుండా సమాజ సంస్కరణకు కృషి చేయాలి



**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** నేటి యువత సన్మార్గంలో నడిచి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. మనమంతా సన్మార్గంలో ఉంటేనే శివాజీ మహారాజ్ ఆశయాలు సాకారమవుతాయని, ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను అనుసరించి పనిచేయాలని ఆయన అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ మహారాజ్ గొప్ప యోధుడిగా మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని కొనియాడారు. కులమత భేదాలు లేకుండా స్త్రీలను గౌరవించిన ఆయన ఆదర్శం అందరికీ మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. కేవలం జయంతి, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడమే కాకుండా, సమాజంలోని రుగ్మతలను నిర్మూలించడంలో శివాజీ అనుసరించిన మార్గాలను అనుసరించి నవ్య సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కోట్ల రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కొడంగల్‌ను రాష్ట్రంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలి

## అదే ముఖ్యమంత్రి రేవంత్ ఆశయం : తిరుపతి రెడ్డి

- రూ.14.5 కోట్లతో గోదాం, రూ.6.7 కోట్లతో సబ్ స్టేషన్లకు భూమిపూజ
- హకీంపేటలో రూ.5 కోట్ల అతిథి గృహ నిర్మాణం

**బొంరాస్ పేట, దుద్యాల, ఫిబ్రవరి 19:** తెలంగాణలోనే కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆశయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తిరుపతి రెడ్డి తెలిపారు. గురువారం దుద్యాల మండల కేంద్రంలో రూ. 14.5 కోట్ల వ్యయంతో 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం లగచర్ల, హకీంపేట గ్రామాల్లో రూ. 6.7 కోట్లతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్లకు, హకీంపేటలోనే రూ. 5 కోట్లతో అతిథి గృహ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ అభివృద్ధి పనులు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు రైతులు, ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, తహసీల్దార్ కిషన్ నాయక్, ఎంపీడీవో జైపాల్ రెడ్డి, సర్పంచులు రవీంద్ర నరసింహారెడ్డి, సంగీత రమేష్, వెంకట్ రాములు గౌడ్, చంద్రయ్య, నాయకులు మెరుగు వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం నాయక్, యుగంధర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, పులిందర్ రెడ్డి, నర్సింలు యాదవ్, రవి నాయక్ పాల్గొన్నారు.

## కుష్ఠు నిర్మూలన, మానసిక ఆరోగ్య సేవలపై
# జాతీయ మానవ హక్కుల కమిషన్ సమీక్ష

- ప్రత్యేక పర్యవేక్షకులు డా. ప్రదీప్త కుమార్ నాయక్ సందర్శన
- అంతర్‌శాఖ సమన్వయంతో హక్కుల పరిరక్షణకు చర్యలు
- పేదలు, అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి




**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక పర్యవేక్షకులు (లెప్రసీ) డా. ప్రదీప్త కుమార్ నాయక్ జిల్లాను సందర్శించి కుష్ఠు నిర్మూలన, మానసిక ఆరోగ్య సేవలు, మానవ హక్కుల పరిరక్షణపై సమీక్ష నిర్వహించారు. అంతాయపల్లి ఐడిఒసి కార్యాలయంలో అంతర్‌శాఖ సమావేశం జరిగింది.

ప్రతి వ్యక్తి హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, పేదలు, కుష్ఠు బాధితులు, మానసిక ఆరోగ్య సమస్యలున్నవారి హక్కులు ప్రత్యేక రక్షణ అవసరమని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ గౌరవప్రదంగా చేరేలా చేయాలని సూచించారు. కుష్ఠు నిర్మూలన, రోగుల పునరావాసం, సామాజిక ముద్ర నివారణ, మానసిక ఆరోగ్య కార్యక్రమాల అమలుపై చర్చించారు. మానసిక ఆరోగ్య సేవలను బలోపేతం చేసి, కౌన్సెలింగ్, అవగాహన శిబిరాలను విస్తృతంగా నిర్వహించాలని, ఆరోగ్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్‌శాఖ సమన్వయంతో మానవ హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య అధికారిణి డా. సి. ఉమాగౌరితో చర్చించారు. సమావేశంలో రెవెన్యూ, సంక్షేమ, మహిళా ఒ శిశు సంక్షేమ, బీసీ, ఎస్సీ/ఎస్టీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని విగ్రహదాత, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ చౌరస్తా నుంచి శివాజీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ తీశారు. తదనంతరం వక్తలు మాట్లాడుతూ... కులాలు, మతాలు, పార్టీలు వ్యక్తిగతమని, దేశం కోసం అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అన్ని మతాలను సమానంగా చూశారని, ముఖ్యంగా మహిళలను తల్లులుగా భావించి గౌరవించారని తెలిపారు. హిందూ ధర్మాన్ని నాశనం చేయడానికి చూసిన దేశ ద్రోహులను ఎదురించి, ఓడించి హిందు సామ్రాజ్యాన్ని స్థాపించారని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, భజరంగ్దళ్, ఆర్ఎస్ఎస్ సభ్యులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి
- ఓగులాపూర్,కొండాపూర్ గ్రామాల్లో మహిళా సంఘం భవనాలకు భూమి పూజ
- ఒక్కో మహిళా సంఘం భవనానికి 10లక్షల రూపాయలు మంజూరు



**చిగురుమామిడి ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సాధికారితే సమాజ అభివృద్ధికి మూల స్తంభం అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్,కొండాపూర్ గ్రామాల్లో ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న మహిళా సంఘం భవనాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారిక,సంఘటిత శక్తిని మరింత పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహిళా సంఘాలకు భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన వెంటనే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ జిఎస్ నిధుల నుండి ఒక్కో మహిళా సంఘం భవనానికి 10లక్షల రూపాయలను మంజూరు మంజూరు చేసినట్లు చెప్పారు. కొండాపూర్ గ్రామంలో రెండు మహిళా సంఘం భవనాలు మంజూరు కాగా ఓగులాపూర్ లో ఒక మహిళా సంఘం భవనానికి భూమి పూజ చేశారు. వీలైనంత త్వరగా భవనాలను నిర్మాణం చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేశారని వాటిని మహిళలు అమలు అయ్యేలా చూడాలని కోరారు. గ్రామాల్లో నిర్మించే వివో భవనాలు మహిళల ఆత్మవిశ్వాసం పెంచడంతోపాటు ఆర్థిక అభివృద్ధికి వేదికగా మారాలని కోరారు. అడిగిన వెంటనే మహిళా సంఘం భవనాలను మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిరంజన్ రెడ్డి,ఉపసర్పంచులు శంకరి స్వరూప, బింగి రాజేంద్రప్రసాద్, ఐకెపి సీసీలు సత్యనారాయణ, రమేష్, వివోల అధ్యక్షులు గుడాల రజిత,బట్టు రమ్య,ఎంద్ర మహేశ్వరి, బోయిని లక్ష్మి,కార్యదర్శి రూప,కొండా రజిత, బద్దం పద్మ,కోశాధికారి పోతర వేణి నాగమణి, గుల్ల అనుష, శంకరి సరిత, విఓఏలు బుర్ర ప్రేమలత, తౌటు సుజాత,సహాయ కార్యదర్శి మునిగంటి పుష్ప, వార్డు సభ్యులు సుగుణ, మమత, జెల్ల అజయ్, నారాయణ, బద్దం టీంకు, గుడాల ఉమా, కనగండ్ల సునీల్, శనిగరం రాజయ్య, రెడ్డి ఐలయ్య, షేక్ నూర్ మహమ్మద్,బుర్ర తిరుపతి,పైడిపల్లి సుగుణ, ఫీల్డ్ అసిస్టెంట్ కవ్వంపల్లి రవి,నాయకులు బద్దం నారాయణరెడ్డి, బద్దం సుధాకర్ రెడ్డి, ఎంద్ర అనిల్, బద్దం అనంతరెడ్డి, బూడిద మహి, పెద్దపల్లి రాము, తాటిపల్లి ప్రకాష్, రాజు, మహిళా సంఘం సభ్యులు నర్రా రాధ, దరిపల్లి శ్రావణి, బుర్ర రజిత, సంధ్య, సుజాత, సుభద్ర, పైడిపల్లి సరోజన, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 లారీలు పట్టివేత



**కథలాపూర్, (జనం సాక్షి) :** కథలాపూర్ మండలంలోని శివారులో అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక లారీలు పట్టుకున్న జి పి వో మరియు కానిస్టేబుల్ పట్టుకోవడం జరిగింది. అక్రమ ఇసుక లారీలు 3366-మహిపాల్, 2999-మహేష్, 8200 తిరుపతిలపై ఎస్ఐ కిరణ్ కేస్ బుక్ చేయడం జరిగింది.

# కామారెడ్డి జిల్లాలో తాగి డ్రైవ్‌పై కఠిన చర్యలు

- జనవరి-ఫిబ్రవరి నెలల్లో 14.87 లక్షల జరిమానాలు
- 1,176 మంది కోర్టు మెట్లెక్కాగా.. 222 మందికి జైలు శిక్షలు
- ఫిబ్రవరిలో ఒకరికి నెల రోజులు, ఐదుగురికి 15 రోజుల జైలు



**కామారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను దిక్కుతోచని స్థితికి నెట్టేస్తున్నాయి. తాగి డ్రైవ్ చేసేవారు స్వయంగా ప్రమాదాలకు గురవడమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతున్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో నమోదైన కేసులను వేగంగా పరిష్కరించారు. ఈ రెండు నెలల్లోనే జిల్లా వ్యాప్తంగా 1,176 మంది మత్తులో దొరికిపోయి కోర్టు మెట్లు ఎక్కారు. పట్టుబడిన వారు మొత్తం రూ. 14,87,000 జరిమానా చెల్లించారు. తీవ్రత బట్టి న్యాయమూర్తులు కఠిన శిక్షలు విధిస్తున్నారు. ముఖ్యంగా ఫిబ్రవరి నెలలో పట్టుబడిన వారిలో ఒకరికి ఏకంగా ఒక నెల జైలు శిక్ష పడగా, మరో ఐదుగురికి 15 రోజుల జైలు శిక్ష విధించారు. రెండు నెలల కాలంలో మొత్తం 222 మంది జైలు ఊచలు లెక్కపెట్టారు. తాగి వాహనం నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా కఠినంగా ఉంటాయని ఈ తీర్పులు స్పష్టం చేస్తున్నాయి. మత్తు వద్దు, సురక్షిత ప్రయాణమే ముద్దు అని గుర్తుంచుకుని, ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి తమ కుటుంబ సభ్యుల దగ్గరకు క్షేమంగా చేరాలని జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.






# కుంటలను మింగేస్తున్న తిమింగలాలు

## అధికారుల అండతోనే మాజీ ప్రజాప్రతినిధి భూదందా..!

- రంగారెడ్డి జిల్లాలో రెండకరాల 'బచ్చలి కుంట' మాయం
- పట్టా పేరుతో శిఖం భూమిని చదును చేసిన మాజీ ఎంపీటీసీ
- చర్యలు తీసుకోవాల్సింది పోయి.. 'మరమ్మతులు చేసుకోమని' సలహాలిస్తున్న అధికారులు!

**కొందుర్గు/జిల్లేడు చౌదరి గూడెం (జనంసాక్షి) :**
తెలంగాణ సర్కార్ చెరువులు కుంటల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం కొందరు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములను, సాగునీటి కుంటలను బాహాటంగానే ఆక్రమిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం తోడవ్వడంతో ఏకంగా రెండకరాల కుంట ఉనికినే కనుమరుగు చేసిన దారుణ ఘటన రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎదిరా గ్రామంలో వెలుగుచూసింది. తాజాగా జిల్లేడ్ చౌదరి గూడ మండల పరిధిలోని ఎదిరా గ్రామ శివారులో సర్వే నెంబర్ 802 లో ఉన్న దాదాపు 2-07 రెండు ఎకరాల ఏడు గుంటల విస్తీర్ణమున్న 'బచ్చలి కుంట' (శిఖం భూమి)పై మాజీ ఎంపీటీసీ సత్య ప్రమోదరావు కన్ను పడింది. తనది పట్టా పొలమని ప్రజలను నమ్మిస్తూ ప్రభుత్వ రికార్డుల్లో కుంటగా ఉన్న ఈ భూమిని, తనకున్న రాజకీయ పలుకుబడితో యంత్రాల సహకారంతో కుంటను ధ్వంసం చేశారు. నీటి నిల్వ ఉండే ఆనవాళ్లు లేకుండా భూమిని చదును చేసి కబ్జాకు పాల్పడ్డారు.

నీటి వనరులను కాపాడాల్సిన నీటిపారుదల మరియు రెవెన్యూ శాఖ అధికారులు ఈ దందాపై కనీసం చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని గ్రామప్రజాలు వాపోతున్నారు. పైగా, కుంటను ధ్వంసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి వారినే మరమ్మతులు చేసుకోమని సూచించాం అంటూ అధికారులు నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

శతాబ్దాల కాలంగా సాగునీటికి, పశువుల తాగునీటికి ఆధారంగా ఉన్న బచ్చలి కుంటను నామరూపాలు లేకుండా చేస్తుంటే అధికారులు మౌనం వహించడం వెనుక భారీ చేతులు తడిచాయి అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి, కుంటను పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

చెరువులు, కుంటల కట్టలను ధ్వంసం చేసి భూములను ఆక్రమించడం, సాగు చేసుకోవడం లేదా ప్లాట్లుగా మార్చడం వంటి ఘటనలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టడం, తూములను దెబ్బతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతోంది. ఇటువంటి చర్యలపై అధికారులు జరిమానాలు విధిస్తున్నప్పటికీ, ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారులు సహజ సిద్ధమైన వనరులను దెబ్బ తీస్తున్న వారిపై నీటిపారుదల శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుని చెరువులను వాగులు కుంటలను కాపాడాలి



**గొడుగోనిపల్లి మురళి**
ఎదిరా గ్రామ యువకుడు

## పిల్లలు, గర్భిణీలకు కీలక
# సేవలు అందిస్తున్న అంగన్వాడీలు

### కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొలగని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని, బాల బాలికలకు, గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీం నగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు, టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు. ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారం తో పాటు పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లును సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డి డబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ ఆఫీసర్ సబితలతో పాటు ఐసిడిసిఎస్ సూపర్వైజర్స్, స్టాఫ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ, “స్వరాజ్యం” అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారు

- హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ మహారాజ్.
- కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్.



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** చత్రపతి శివాజీ మహారాజ్, “స్వరాజ్యం” అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారని, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు శివాజీ అని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ కొనియాడారు. కరీంనగర్ పట్టణం పద్మనగర్‌లో శివాజీ యువ సమితి ఆధ్వర్యంలో గురు వారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

సామాన్య కుటుంబానికి చెందిన శివాజీ ఒక మహా సామ్రాజ్యానికి చత్రపతిగా ఎదిగిన తీరు భారతదేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. శివాజీ వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది వేసింది ఆయన తల్లి జిజియా భాయి అని, వారి వంశపారంపర్య వీరత్వం కూడా శివాజీలో ఆత్మగౌరవ జ్వాలను రగిల్చిందన్నారు. ఆ క్రమంలోనే యుద్ధ తంత్రాలు, సైనిక వ్యూహరచన , పరిపాలనా దక్షతను శివాజీ పుణికిపుచ్చుకున్నారని తెలిపారు. దుర్భేద్యమైన కోటల నిర్మాణం, గెరిల్లా యుద్ధ తంత్రాలతో శత్రువుల గుండెల్లో నిద్రపోయిన శివాజీ, “స్వరాజ్యం” అనే మహత్తర ఆశయానికి ప్రాణం పోశారన్నారు. 1674లో జరిగిన రాజ్యాభిషేకంతో మరాఠా సామ్రాజ్యం సుస్థిరమైందన్నారు. భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, భారతీయ ఆత్మగౌరవ విజయానికి ప్రతీకగా నిలిచారన్నారు. “శౌర్యం కేవలం ఖడ్గంలో ఉండదు, అది పాటించే విలువల్లో ఉంటుంది. నాయకత్వం అధికారంతో రాదు, అది మన ఆత్మగౌరవం నుండి పుడుతుంది. స్వేచ్ఛ స్వాతంత్రాల పట్ల, స్వరాజ్ పాలన పట్ల శివాజీ చూపిన మార్గం తర్వాతకాలంలోజాతీయస్థాయిలో స్ఫూర్తిని నింపిందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, ధర్మం, కరుణను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలన్నారు. ప్రోగ్రామ్ అనంతరం మేయర్ కొలగని శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ సునీల్ రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గుంజేటి శివ, శివాజీయువ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్, హరికాంత్, ఆదిత్య కిరణ్, అన్వేష్, మనీ బిజెపి నాయకులు ప్రమోద్ రావు సత్తిరెడ్డి, కొమరన్న, అనిల్ సదానందం, శివరాం లుక్క విజయ్, రాజు, వెల్దండి మురళి సుధాకర్, వెంకటాద్రి, సుభాష్, హరి దాస్ కుమార్ ,నరసయ్య మధుసూదన్, పరుశురాం, రాజేశం, ప్రవీణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** వేములవాడ అర్బన్ మండలంలోని.ఆరపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్,ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం దేశ వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు.వారి ఆలోచనలను మనం ముందుకు తీసుకోవాలని, అణిచివేతకు, నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా వారు పోరాటాలు చేశారన్నారు.ధర్మం కోసం వారు చేసిన పోరాటం మరువలేనిదన్నారు.ఈ తరం యువత వారి చరిత్ర తెలుసుకొని ముందుకు పోవాలని,శివాజీ అందరివాడని ఏ ఒక్కరికే చెందిన వారు కాదన్నారు. అయన జయంతి రోజు నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ ప్రారంభోత్సవశీ చేసుకోవడం శుభపరిణమన్నారు.గ్రామంలో పాలక వర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని,ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు.ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషిచేస్తునమాని,ఆరపల్లి గ్రామంలో పలు సమస్యల పరిష్కారం చేస్తమన్నారు.సంకెపల్లిలో గెజిట్ సమస్య పరిష్కరిస్తమని, ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడం నాతో కాదన్నారు.మీ సమస్యల పై అసెంబ్లీలో మాట్లాడని,త్వరలోనే వాటికి శాశ్వత పరిష్కారం చేస్తమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, పాలకవర్గం, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చెక్కును అందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, (జనం సాక్షి);** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి మరణించగా, బాధిత కుటుంబానికి స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి మంజూరైన పరిహారం చెక్కును ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ కింద టౌన్ మిషన్ కో ఆర్డినేటర్(టీఎంసీ) చంటి రాజమణి సిరిసిల్ల మున్సిపల్‌లో పని చేశారు. అక్టోబర్ 2024లో మరణించారు. దీంతో స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ నుంచి రూ. 1,50,000 విలువైన పరిహారం చెక్కు మంజూరు కాగా, రాజమణి కుటుంబ సభ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ భూ కైలాస్ తదితరులు ఉన్నారు.

## ప్రజాహిత పరిపాలనకు ఆదర్శప్రాయుడు శివాజీ

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా యువకులతో భారీ ర్యాలీతో మాన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీ లోని విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ స్వరాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాల ప్రతీక, ప్రజాహిత పరిపాలనకు ఆదర్శప్రాయుడని వారు కొనియాడారు. ఆయన దేశభక్తి, పరాక్రమం, ధర్మనిరతమైన పాలన నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు . ప్రతి భారతీయుడు ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బి ఆర్ ఎస్ మనసురాబాద్ డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి పలువురు సీనియర్ నాయకులు, జడ్జెస్ కాలనీ అధ్యక్షులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో లంచవతారుడు..?

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే.2వ గనిలో సేఫ్టీలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి లంచవతారం ఎత్తిన్నట్టు కార్మికులు ఆరోపిస్తున్నారు. డిసెంబర్ 2025వ సంవత్సరంలో సేఫ్టీ వీక్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల నుంచి లంచాలు తీసుకున్నట్టు పలువురు కార్మికులు అనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఎవరైనా కార్మికుడు ప్రమాదం జరిగితే.. అనారోగ్యానికి గురైతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సేఫ్టీ డిపార్ట్మెంటుకు వెళితే.. సదరు సేఫ్టీలో విధులు నిర్వహించే అధికారికి ఎంతోకొంత ముట్టజెప్పడం జరుగుతుందన్న ఆరోపణలున్నాయి. ఈ అధికారికి ఓ యూనియన్ అండదండలున్నట్టు కూడా తెలుస్తోంది. నాకు అన్ని రకాల అండదండలున్నట్టు ఏం కాదని చెప్పుకుంటున్నారని కార్మికులు గుసగుసలాడుకుంటున్నట్టు తెలిసింది. సింగరేణి ఉన్నతాధికారులు ఇతనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కార్మికులు కోరుతున్నారు.అదే విధంగా విజిలెన్స్ ఇంక్వయిరీ కూడా చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.దేవుడు వరమిచ్చిన.. పూజారి వరమివ్వడం లేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.ఏది ఏమైనా ఈ అధికారిపై సింగరేణి అధికారులు చర్యలకు ఉపక్రమిస్తారో లేదో వేచి చూడాల్సిందే..

# కరీంనగర్ కార్పొరేషన్‌లో అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ప్రతిపక్ష పాత్రలో నగర అభివృద్ధికి కృషి : అంజన్ కుమార్
- బీజేపీ అబద్ధ వాగ్దానాలపై విమర్శలు
- అవినీతి రాకుండా పోరాడతాం
- మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో నిధులు తెచ్చి అభివృద్ధి



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కార్పొరేటర్లు, సీనియర్ నేతలతో కలిసి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నూతన కార్పొరేటర్ వైద్యులు అంజన్ కుమార్ గురువారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అంజన్ కుమార్, రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థలో ప్రతి పక్ష పాత్ర పోషిస్తూ, నగర అభివృద్ధికి ప్రెస్ మీడియాతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఫోర్త్ ఎస్టేట్‌గా ప్రసిద్ధి చెందిన మీడియా సోదరులతో భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు.

భారతీయ జనతా పార్టీ అబద్ధపు వాగ్దానాలతో గెలిచినప్పటికీ, వారి ప్రచారాల్లో చెప్పినట్లు నిలబడకుండా నగరాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లడానికి కాంగ్రెస్ కార్పొరేటర్లు సమిష్టిగా పోరాడతారని అంజన్ కుమార్ పేర్కొన్నారు. గతంలో అవినీతిమయమైన నగరపాలక సంస్థ మళ్లీ అవినీతి పాలనకు గురికాకుండా నిటారుగా నిలబడి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందుంటామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో నగరానికి అభివృద్ధి నిధులు తీసుకొచ్చి, రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల్లో చురుగ్గా పాల్గొంటామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ నేత ఆకుల నర్మద నరసయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్న నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో ప్రజలు మెచ్చే అభివృద్ధి చేస్తామని తెలిపారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావుపై మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వెలిచాల జగపతిరావు తీసుకొచ్చిన పథకాల ప్రకారమే ప్రస్తుతం మంచినీటి సరఫరా వంటి అభివృద్ధి కొనసాగుతోందని, గతంలో అవినీతి పరిపాలన చేసిన వ్యక్తి మళ్లీ డిప్యూటీ మేయర్‌గా రావడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని విమర్శించారు. సునీల్ రావు వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, నూతన కార్పొరేషన్‌లో అవినీతి లేకుండా చూసే బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండటం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటం వల్ల అభివృద్ధి మా ద్వారానే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. గతంలో బండి సంజయ్‌ను ‘గుండోడు’ అని సంబోధించిన వారే ఇప్పుడు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని, సునీల్ రావు సంస్కారం నగర ప్రజలకు తెలుసని విమర్శలు గుప్పించారు. డిప్యూటీ మేయర్ ముసుగుతో నగరాన్ని అవినీతిమయం చేసే పరిస్థితి ఉందని, ప్రజలను కాపాడే బాధ్యత తమదని ఆకుల నర్మద నరసయ్య అన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, వరాల నరసింగం, గుమ్మడి రాజకుమార్, గంట శ్రీనివాస్, పడాల అజయ్, కాంతార జగన్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, చాడగొండ కవిత బుచ్చిరెడ్డి, ఆకుల నందిని ఉదయ్, కళ్లేపెల్లి శారద బాలరాజు, మహమ్మద్ ఆఫ్రీన్ ఇక్రమ్, నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# హాల్టిన్ ఐటీ సిస్టమ్స్‌కి ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థిని

**ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** గత సంవత్సరం నవంబర్లో హాల్టిన్ ఐటీ సిస్టమ్స్, కాలిఫోర్నియా నిర్వహించిన వర్క్ ఫ్రమ్ ఇండియా, రిమోట్ బెస్ట్ జాబ్ కి ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని కుమారి బూర్ల పావని బిఎస్సి( హానర్స్) తృతీయ సంవత్సరం లోనే ఎంపికైనారని ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...

ఈనెల ఫిబ్రవరి 16న ఆల్టిన్ ఐటీ సిస్టమ్స్, కాలిఫోర్నియా కంపెనీ నుండి నియామక పత్రాలను ఈమెయిల్ ద్వారా అందుకున్నారని, హాల్టిన్ ఐటీ సిస్టమ్స్ లో ఉద్యోగంతో పాటు ఉన్నత విద్యాభ్యాసానికి స్కాలర్షిప్ ని గెలుచుకున్నారని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలతో పాటు ఉద్యోగాల ఎంపికలలో రాణిస్తున్నారని, ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు సమానంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థినులు కూడా అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని, తృతీయ సంవత్సరంలోనే ఇంటర్నేషనల్ కంపెనీ నుండి 7 లక్షల ప్యాకేజ్ ని అందుకోవడము తమ కాలేజీకి గర్వకారణంగా ఉందని వి. రవీందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన ఇంటర్వ్యూలో కుమారి బూర్ల పావని ఎంపిక అయిందని ఇంకా కొద్ది మంది విద్యార్థినులు నియామక పత్రాలు అందుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి ఉద్యోగానికి ఎన్నిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీఎస్సీ(హానర్స్ ) కోర్సు నాలుగు సంవత్సరాలు అని, తృతీయ సంవత్సరంలోనే తమ విద్యార్థిని ఉద్యోగానికి ఎన్నికవడం పట్ల అధ్యాపక బృందం హర్షాతిరేకం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి తోపాటు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, టిపిఓ, విద్యార్థిని తల్లిదండ్రులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని గైనిక్ వార్డ్, ఎన్ఐసీయూ విభాగాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది హాజరును, పేషంట్ల కేస్ షీట్లను తనిఖీ చేశారు. ప్రతీ రోజు సగటున ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, మాతా శిశు మరణాలు ఏమైనా చోటుచేసుకున్నాయా, అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. జీజీహేచ్ లో అన్ని చోట్ల సీ.సీ కెమెరాలు నిరంతరంగా పని చేసేలా చూడాలన్నారు. మాతాశిశు సంరక్షణ ఆసుపత్రిని సైతం కలెక్టర్ సందర్శించి, సంబంధిత విభాగాల వైద్య సేవలను పూర్తి స్థాయిలో అందించాలని, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. అత్యవసరం అయితేనే సి.సెక్షన్ లు చేయాలని, సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట వైద్యాధికారులు డాక్టర్ ఎల్.రాములు, జలగం తిరుపతి రావు తదితరులు ఉన్నారు.

### కష్టపడి చదవాలి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**ఆర్మూర్ :** తమకు ఇష్టమైన రంగంలో లక్ష్యం నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పక సాధ్యమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులను ఉద్బోధించారు. ఆర్మూర్ మండలం మునిపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరీక్షల సమయంలో కష్టపడి చదవాలని, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆత్మవిశ్వాసంతో అడ్డంకులను అధిగమించాలని సూచించారు. ప్రతిభను నిరంతరం మెరుగుపరచుకుంటే ఉన్నత అవకాశాలు తలుపు తడతాయని తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్నత నాణ్యత విద్య అందుబాటులో ఉందని, ప్రైవేట్ విద్యార్థులతో పోటీపడే స్థాయికి చేరుకున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణ, నైతిక విలువలతో ఉన్నత స్థాయిలో రాణించాలని మార్గనిర్దేశం చేశారు.

ఇంటర్ అనంతరం మంచి ఆలోచనతో కోర్సులు ఎంచుకుని లక్ష్యం వైపు సాగాలని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు, పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్‌సీఓ సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, ప్రిన్సిపల్ అనూష, అర్చన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- పాఠశాలలు, అంగన్‌వాడీల్లో మరుగుదొడ్లు, భవనాల నిర్మాణాలపై సమీక్ష
- 15 రోజుల్లో పూర్తి చేయాలి : కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- ఎంజీఎన్‌రెగ్స్, ఈజీఎస్ పనుల నాణ్యతపై దృష్టి
- అధికారులతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశం




**కామారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల స్థితిగతులు, అంగన్‌వాడీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం-పరిరక్షణ, గ్రామ పంచాయతీ భవనాల పురోగతి వంటి అంశాలపై వివరంగా చర్చించారు.

పాఠశాలల్లో మరుగుదొడ్ల ప్రస్తుత స్థితి, వినియోగం, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలపై అధికారుల నుంచి సమాచారం సేకరించిన కలెక్టర్, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేలా మరుగుదొడ్లను నిర్మించి, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు తక్షణమే చేపట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల ఏర్పాటు, నిర్మాణంలో ఉన్న భవనాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, ఇప్పటికే పూర్తయిన వాటిలో నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పురోగతిని పరిశీలించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక సదుపాయాలతో భవనాలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, గ్రామ పంచాయతీల వారిగా పురోగతి కల్పించాలని సూచించారు. ఎంజీఎన్ఆర్‌జీఎస్ కింద చేపడుతున్న వరద నివారణ పనులు, ఈజీఎస్ పనుల అమలు తీరుపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, పనుల నాణ్యత, కార్మికులకు సమయానికి వేతనాల చెల్లింపు, పారదర్శకత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని, అవసరమైన చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఓ సురేందర్, డీడబ్ల్యూఓ ప్రమీల, డీఈవో, డీడబ్ల్యూఓ, సీడీపీఓలు, డీపీఓ, డీఎల్‌పీఓలు, డీఆర్‌డీఓ, ఇఇలు, డీఇలు, ఏఇలు, పీఆర్ ఇఇ టిజీడబ్ల్యూడీసీ, సీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్ బండికి వెన్నతో పెట్టిన విద్య

- బీఆర్ఎస్‌తో రహస్య ఒప్పందం పెట్టుకుని కాంగ్రెస్ పై నిందలా?
- ఇప్పటికైనా కరీంనగర్ ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించండి
- బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలి.
- విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 ( జనంసాక్షి) :** డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వెన్నతో పెట్టిన విద్య అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి లతో కలిసి ఆర్ అయిండ్ బి గెస్ట్ హౌజ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ తో రహస్య ఒప్పందం చేసుకొని ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మా సందాన మేము కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో క్యాంపు పెట్టుకుంటే ఆగమేఘాల మీద ఇండిపెండెంట్ లకు బీజేపీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ ప్రజలు బీజేపీ ఎంపి ని, బీజేపీ ఎమ్మెల్సీని, బీజేపీ మేయర్ ను గెలిపించారని ఇప్పటివరకు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు చేసిందేమీ లేదని, ఇప్పటికైనా మొన్న కేంద్ర ప్రభుత్వం ద్వారా చేస్తామని అనేక హామీలు ఇచ్చారని వాటన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చిత్తశుద్ధితో పని చేస్తుందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరస్తుందని ఇంకా మిగిలిపోయిన పథకాలు అమలు చేస్తామని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మీ చిత్తశుద్ధిని ప్రదర్శించమని నరేందర్ రెడ్డి కోరారు. ఇప్పటికైనా విజ్ఞులైన ప్రజలు బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండి చాంద్, ఎండి లయక్, ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, వీర దేవేందర్, బషీర్, భారీ, కీర్తి కుమార్, హనీఫ్, ఫజల్, జమీల్, యోనా, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట బస్టాండ్‌లో భారీచోరీ

- బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగులో బంగారం చోరీ
- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు




**సంగారెడ్డి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ శుభకార్యానికి వెళ్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు.. ఆమె బ్యాగులోని 16 తులాల బంగారాన్ని అత్యంత చాకచక్యంగా అపహరించారు. అల్లాదుర్గానికి చెందిన చెగురి లక్ష్మి అనే వృద్ధురాలు.. హైదరాబాద్‌లోని తన మేనకోడలి కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు బయలుదేరింది. క్రమంలో అల్లాదుర్గం నుంచి జోగిపేట బస్టాండ్‌కు చేరుకున్న ఆమె.. అక్కడ దిగి, తన బంధువుతో కలిసి హైదరాబాద్ వెళ్లే మరో బస్సు ఎక్కేందుకు సిద్ధమైంది. అయితే బస్సు ఎక్కుతున్న సమయంలో ప్రయాణికుల రద్దీని అదునుగా చేసుకున్న గుర్తు తెలియని దుండగుడు.. ఆమె వద్ద ఉన్న బ్యాగు నుంచి 16 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు. ఈ భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బంగారం పోయిందని గుర్తించిన బాధితురాలు.. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అనుమానిత వ్యక్తుల కదలికల ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. బస్టాండ్‌లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా విలువైన వస్తువులు తీసుకెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిందితుడిని త్వరగా గుర్తించి బంగారాన్ని స్వాధీనం చేసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

- ప్రజాప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల శ్రమదోపిడీ
- తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
- 24న ఆర్టీసీ కార్మికుల చలో సెక్రెటేరియేట్‌కు జాగృతి మద్దతు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ప్రజాప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల శ్రమదోపిడీ జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. ఈనెల 26 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లో హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బిల్లు పెట్టింది, గవర్నర్ దాన్ని ఆమోదించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. ఆర్టీసీ కార్మికులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని, ఆర్టీసీలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఫ్రీ బస్సులు ఎవరి కోసం ఎందుకోసం పెట్టారని, ఫ్రీ బస్సులు పెట్టి బస్సుల సంఖ్యను ఎందుకు పెంచలేదని, ఆర్టీసీపై ప్రభుత్వం శ్వేత పత్రం రిలీజ్ చేయాలని, బీఆర్‌ఎస్ హయాంలో 52 రోజులు జరిగి 33 మంది కార్మికులు చనిపోయారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ యూనియన్లను రద్దు చేస్తే కాంగ్రెస్ వచ్చాక పునరుద్ధరిస్తామన్నారని, ఇప్పటి వరకు హామీ నిలబెట్టుకోలేదని డిమాండ్ చేవారు. ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాకుండా పర్మినెంట్ ఉద్యోగులను తీసుకోవాలని, రవాణాశాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ భాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆర్టీసి ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులా...? కాదా..? అని ప్రశ్నించారు. ఆర్టీసీలో తీసివేసిన వెయ్యి మంది ఉద్యోగులను తిరిగి తీసుకోవాలని, కేబినెట్ గతంలో ఎర్రవెల్లికి వెళితే ఇప్పుడు ఢిల్లీకి వెళ్తోందని, తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలంటే సచివాలయంలో మంత్రివర్గం సమావేశాలు జరగాలని, ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకోని కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఎవరు ఉద్యమకారులో, ఎవరు ఉద్యమ ద్రోహులో ప్రజలే తేల్చుతారని తెలిపారు. ఆర్టీసిని మేఘా సంస్థకు ధారాధత్తం చేసే కుట్ర చేస్తున్నారని, ఆర్టీసిని బతికించుకోవాల్సిన అవసరముందని, చిన్న కారణాలకే తొలగించిన వారందరినీ వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని సూచించారు. ఈ నెల 24న ఆర్టీసీ కార్మికులు ఇచ్చిన ఛలో సెక్రటేరియేట్ కార్యక్రమానికి జాగృతి మద్దతు ఇస్తోందని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లు పాసై ఉందని, వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టాలని, కేబినెట్ ను ఢిల్లీకి తీసుకెళ్లటం తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరచట మేమనని, హరీష్ రావు అన్న మాటలు నిజమేనని అన్నారు.

ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకొని కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఎవరు ఉద్యమకారులో, ఎవరు ఉద్యమ ద్రోహులో ప్రజలే తేల్చుతారని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని గత ప్రభుత్వం బిల్లు పెట్టిందని, మహాలక్ష్మి పథకం వచ్చాక ఆర్టీసీ సిబ్బందిపై ఒత్తిడి పెరిగిందని, 16 నుంచి 18 గంటలు పనిచేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని, ఆర్టీసీ కి లేబర్ చట్టాలను వర్తింపజేయాలని సూచించారు. గత ప్రభుత్వంలోనూ, ఈ ప్రభుత్వంలోనూ చిన్న కారణాలకే చాలా మందిని ఉద్యోగం నుంచి తొలగించారని, చిన్న వాళ్ల మీద ప్రతాపం చూపవద్దని కోరారు. టికెట్ మిషన్ పనిచేయకపోయినా కండక్టర్‌ను ఉద్యోగంలో నుంచి తీసేస్తున్నారని, డ్రైవర్లపై ఒత్తిడి పెరిగి వాళ్లు హార్ట్ ఆటాక్ తో చనిపోతున్నారని, గతంలో ఇక్కడ రెండు బాడీ బిల్డింగ్ యూనిట్లు ఉంటే వాటిని మూసేశారని, సమస్యలపై ఆర్టీసీ ఉద్యోగులు గత ఏడాది సమ్మె నోటీసు ఇచ్చారని, అప్పుడు కూనంనేని సాంబశివరావు, కోదండ రాం ఉద్యోగులతో చర్చలు జరిపారని, అప్పుడు ఇండియా, పాకిస్థాన్ యుద్ధం జరుగుతుందంటూ సమ్మె జరగకుండా చేశారని, ఆ తర్వాత ఇప్పటి వరకు కూడా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేయలేదని తెలిపారు. ఫ్రీ బస్ ఉంటే అందుకు తగిన విధంగా బస్సుల సంఖ్య పెంచాల్సి ఉందని, వికలాంగులకు కూడా ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం పెట్టినప్పుడు ఆర్టీసీకి 3 వందల కోట్లు ఇస్తామన్నారని, ఆక్యుపెన్సీ రేషియో పెరిగిన కారణంగా 6 వందల కోట్లు అవసరముందని, ఇప్పటి వరకు దీనికి సంబంధించి ఎన్ని కోట్లు విడుదల చేశారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు పొదుపు చేసుకున్న డబ్బు ఇవ్వటం లేదని, రిటైర్ మెంట్స్ బెనిఫిట్స్ కోసం ప్రజాభవన్ చుట్టు తిరుగుతున్నారని, క్రమంగా ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కోసం అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తీసుకుంటున్నారని, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఉంటే బాధ్యత ఉండదని, ఆర్టీసీ ఉద్యోగులనే నియమించుకోవాలని సూచించారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే కుట్ర చేయవద్దని, మేఘా సంస్థకు ఆర్టీసీని ధారాధత్తం చేసే కుట్ర చేస్తున్నారని, ఎలక్ట్రికల్ బస్సులో ఆర్టీసీ ఉద్యోగులే ఉండాలని సూచించారు. ఆర్టీసీకి ఛైర్మన్, యూనియన్లు లేకపోవటంతో అధికారుల జులుం భరించలేని పరిస్థితికి చేరిందని, ప్రభుత్వం దిగి వచ్చే వరకు జాగృతి ఆర్టీసీ తరపున ఫైట్ చేస్తుదని, ఆర్టీసీని రక్షించుకునేందుకు అందరం ముందుకు రావాలని సూచించారు.

# పంజాగుట్ట చట్నీస్ మెట్ల వ్యవహారం
# హైడ్రా జోక్యంతో పరిష్కారం

**హైదరాబాద్, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని చట్నీస్ పంజాగుట్ట బ్రాంచ్‌లో దశాబ్ద కాలంగా నెలకొన్న వివాదానికి హైడ్రా అధికారులు తెరదించారు. చట్నీస్ హోటల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా మూసివేసిన మెట్లమార్గాన్ని హైడ్రా అధికారులు గురువారం తెరిపించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యపై హైడ్రా తీసుకున్న నిర్ణయం స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. పంజాగుట్టలోని చట్నీస్ హోటల్ నిర్వాహకులు భవనంలోని పై అంతస్తులకు వెళ్లే మెట్ల మార్గాన్ని నిబంధనలకు విరుద్ధంగా మూసివేసి అడ్డంకులు సృష్టించారని బాధితులు ఆరోపించారు. ముఖ్యంగా కరోనా లాక్‌డౌన్ సమయం నుంచి పైఅంతస్తుల్లోని ఇతర యజమానులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకున్నారని తెలిపారు. గత పదేళ్లుగా భవనంలోని ఇతర యజమానులు తమ వ్యాపారాలకు, రాకపోకలకు ఆటంకం కలుగుతోందని జీహెచ్‌ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తెలిపారు. అయితే ఈ సమస్యపై బాధితులు ఇటీవల హైడ్రా అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా బృందం ఇవాళ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వెంటనే ఆ మెట్ల మార్గాన్ని తెరిపించారు. హైడ్రా రాకతో తమ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయిందంటూ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# వరంగల్ దివ్యాంగులు.. హైడ్రా అభిమానులు

- స్వేచ్ఛ వికలాంగుల కమిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కమిషనర్
- హైడ్రా కార్యకలాపాలను అభినందించిన ప్రతినిధులు
- వరంగల్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా రావాలంటూ విన్నపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** వారంతా వరంగల్ పట్టణంలోని స్వేచ్ఛ వికలాంగుల కమిటీ ప్రతినిధులు.. అందులో కొంతమంది సరిగా నడవలేరు.. మరి కొంతమంది కనీసం నిల్చోలేరు. అయినా జీపు కట్టించుకుని వరంగల్ నుంచి హైదరాబాద్ వచ్చారు. నేరుగా హైడ్రా కార్యాలయానికి చేరుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కలిసారు. మేమంతా మీ అభిమానులమని చెప్పారు. వరంగల్‌లో ప్రభుత్వ భూములతో పాటు.. కబ్జాల చెర నుంచి పేద, మధ్య తరగతి వారి ఇంటి స్థలాలు విడిపించిన తీరును గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లో కూడా కబ్జాదారుల భరతం పడుతున్న తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఒక సాహసోపేత నిర్ణయం అయితే.. దానికి కమిషనర్‌గా మిమ్ములను నియమించడం మరింత అభినందించదగ్గ విషయమని కొనియాడారు. వరంగల్ పట్టణంతో పాటు.. రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా రావాలని కోరారు. అప్పుడే భూ కబ్జాలు ఆగుతాయన్నారు. చెరువులు, కాలువలు, రహదారులు, పార్కులు, ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను పరిరక్షించుకోవాలంటే రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా ఉండాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కమిటీని కమిషనర్‌కు పరిచయం చేసుకున్నారు. కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. స్వేచ్ఛ వికలాంగుల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అసద్, ప్రధాన కార్యదర్శి తవుడి శెట్టి జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ బొళ్లం చైతన్య, ట్రెజరర్ శర్ల శివతేజతో పాటు.. పలువురు కమిటీ ప్రతినిధులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ని కలిసిన వారిలో ఉన్నారు.

# అట్టడుగున ఆంధ్ర రాష్ట్ర పురోగతి : జగన్

**అమరావతి, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** మన రాష్ట్ర పురోగతి అట్టడుగున ఉందని..కానీ వృద్ధిరేటులో దూసుకుపోతున్నట్లు చంద్రబాబు చెప్తున్నారని మాజీ సీఎం జగన్ అన్నారు.. చంద్రబాబు ఎవరికి చెవిలో పూలు పెడుతున్నారు.. మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన రాష్ట్ర పరిస్థితులపై మాట్లాడారు. దోచుకో.. పంచుకో.. తినుకో అన్నట్లుగా టీడీపీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు.. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. ఇక్కడ దాచిపెట్టవచ్చు కానీ ఇతర నివేదికల్లో ఏమీ చేయలేరని తెలిపారు.. 2023 -24 కు రాష్ట్రానికి సంబంధించిన అప్పులు మొత్తం రూ. 2, 57, 509 కోట్లు.. చంద్రబా బు దిగితే నాటికి రూ. 3.90 లక్షల కోట్ల అప్పు లు ఉన్నాయన్నారు.. లెక్కలు ఎంత క్లియర్‌గా ఉన్నా చంద్రబాబు మాత్రం గ్లోబెల్స్ ప్రచారం ఆపరని.. తమకు రూ. 9 లక్షల కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లారని ఘోరంగా అబద్దాలు ఆడుతున్నారన్నారు? ఈ ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో చేసిన అప్పులు రూ. 3.17, 448 కోట్లు అని ఆరోపించారు..

# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

- ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక – ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.



# కడియం శ్రీహరీ.. నోరు అదుపులో పెట్టుకో

- కుత్బుల్లాపూర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**హైదరాబాద్, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కుత్బుల్లాపూర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద అన్నారు. కేసీఆర్ జాతిపిత ఎలా అవుతాడని కడియం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కడియం శ్రీహరి తన హోదాకు మించి మాట్లాడుతున్నాడు. కడియం లాగ కేసీఆర్ ఎప్పుడూ ఆత్మగౌరవాన్ని తాకట్టు బెట్టుకొని, పదవుల కోసం పాకులాడి, బేరసారాలు చేయలేదన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, 13 సంవత్సరాలు నిరంతరం పోరాడాడని ఇదే కడియం శ్రీహరి అనలేదా అని సూటిగా ప్రశ్నించారు. ఈరోజు ఏ మొహం పెట్టుకొని ఈ వ్యాఖ్యలు చేస్తున్నాడు ఆయనకే తెలియాలన్నారు. రాజకీయ అవసరాల కోసం రంగులు మార్చిన నీ లాంటి వారు కేసీఆర్‌ను అనే అర్హతల లేదని విమర్శించారు. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే స్పష్టత లేదని ఎద్దేవా చేశారు.

# గద్దర్ జ్యూరీ కమిటీలో మార్పు

- స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో జ్యూరీ కమిటీలో కీలకమైన మార్పు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో భాగంగా ఇచ్చే 'స్పెషల్ అవార్డ్స్' విభాగం జ్యూరీ చైర్మన్‌గా ప్రముఖ నిర్మాత, విశ్లేషకుడు తమ్మారెడ్డి భరద్వాజను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతల్లో ఉన్న లెజెండరీ దర్శకుడు కె. రాఘవేంద్రరావు స్థానంలో ఇప్పుడు తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు స్వీకరించనున్నారు. చలనచిత్ర పరిశ్రమలో తమ్మారెడ్డికి ఉన్న సుదీర్ఘ అనుభవం, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజా గాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రవేశపెట్టింది. గద్దర్ పేరుతో ఇస్తున్న ఈ అవార్డులు తెలుగు చిత్ర పరిశ్రమలో నూతన ఉత్తేజాన్ని నింపనున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి, కళలను ప్రతిబింబించే చిత్రాలకు ఈ అవార్డులలో ప్రాధాన్యత దక్కే అవకాశం ఉంది. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో ఈ నూతన అవార్డులను ప్రతి ఏడాదీ అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 2024 – 25 సంవత్సరంలో విడుదలైన సినిమాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం.

# జలమండలి.. బస్తీ బాట!

- ప్రజలతో మమేకమవడానికి వినూత్న కార్యక్రమం
- శుక్రవారం నుంచి ప్రారంభం.. వారానికి 4 రోజులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు నిర్ణయం




**హైదరాబాద్ (జనంసాక్షి) :** జలమండలి బోర్డు పరిధి కోర్ అర్బన్ రీజయన్ వరకు పరిధి పెరగడంతో వాటర్.. సీవరేజ్ సేవలు మరింత సమర్థవంతంగా అందించే విధంగా స్థానికంగా నెలకొన్న సమస్యలు గుర్తించి వాటిని అధిగమించడంతో పాటు ప్రజల నుంచి సమస్యలు తెలుసుకునే విధంగా 'జలమండలి.. బస్తీ బాట' పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు రూపొందించిన ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ నుంచి వార్డు మేనేజర్ల వరకు భాగస్వామ్యులుగా ఉంటారు.

### వారంలో నాలుగు రోజులు

జల మండలి పరిధిలోని బస్తీ, కాలనీలలో ప్రతి మంగళవారం, బుధవారం, శుక్రవారం, శనివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మేనేజింగ్ డైరెక్టర్ నుంచి వార్డు మేనేజర్ల వరకు పర్యటిస్తారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుంచి కార్యాలయంలో యధావిధిగా అందుబాటులో ఉంటారు. క్షేత్ర స్థాయిలో ఎండీ నుంచి వార్డు మేనేజర్ల వరకు పర్యటించి, మంచినీరు, సీవరేజీ సమస్యలు గుర్తించి, ప్రజలతో మాట్లాడి, సమస్యలు తెలుసుకొని, తాత్కాలిక సమస్యలు తక్షణమే పరిష్కారించి, శాశ్వత పరిష్కారం కోసం వార్డుల వారిగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. బస్తీలో పర్యటన తీరును పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్ ఎండీ, డైరెక్టర్లు, రీజియన్ ఈడీలు, డైరెక్టర్ (ఆపరేషన్)లు, జోన్ సీజీఎం, జనరల్ మేనేర్లు, సర్కిల్ డీజీఎం వరకు వారి పరిధిలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. సమస్యల పరిష్కరానికి ప్రజలతో మమేకం అవుతారు.

### క్షేత్రస్థాయి పర్యటనలో ప్రాధాన్యత ఇలా..

సీవరేజీ మ్యాన్ హోల్స్, పైప్‌లైన్ పరిస్థితి, లీకేజీ, ఓవర్ ఫ్లో, డీసిల్టింగ్ పరిశీలన.. సత్వర చర్యలు చేపడతారు. వాటర్ పైప్‌లైన్, లీకేజీలు, నీటి సరఫరాలో సమయ పాలన, నీటి వృధా, లో–ప్రెషర్, నల్లలకు మోటర్ల బిగింపు, సరఫరా అవుతున్న తాగు నీటి నాణ్యత పరిశీలించి.. సత్వర చర్యలు తీసుకుంటారు. అలాగే నివాసాల్లో భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు, ఇంజక్షన్ బోర్‌వెల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

ప్రతి వార్డు మేనేజర్ పర్యటన రోజుకు సంబంధించి గుర్తించిన సమస్యలు, తాత్కాలిక పరిష్కారాలు, శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక ప్రతిపాధనలు రూపొందించి ఆన్‌లైన్ యాప్‌లో సర్కిల్ డీజీఎంలకు, సర్కిల్ డీజీఎంలు సర్కిల్ వారిగా జోన్‌లకు, జోన్ నుండి జోన్‌ల వారిగా రీజియన్‌కు, రీజియన్ నుంచి కేంద్ర కార్యాలయాన ఆన్‌లైన్ నివేదికలు సమర్పిస్తారు. ప్రతి వారం పర్యటనపై శనివారం సమీక్షా సమేవేశం నిర్వహిస్తారు.

### నేటి నుంచే.. జలమండలి బస్తీ బాట

శుక్రవారం నుంచి 'జలమండలి బస్తీ బాట' కార్యక్రమం ప్రారంభిస్తారు. ప్రజల్లో జలమండలిపై మరింత నమ్మకం కలిగించే విధంగా క్రార్యక్రమాన్ని రూపొందించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370